RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 12 సంచిక : 101 ఆదివారం, జూలై 21, 2024, పేజీలు - 8 వెల : 3/-




## తెలంగాణ ప్రభుత్వం

# మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది

**సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం - సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూలై 20:** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం.

## పాఠశాల పనివేళల్లో మార్పులు

**ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్**



**హైదరాబాద్,జూలై 20:** తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

**సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు**



**హైదరాబాద్,జూలై 20:** ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం పేర్కొన్నారు.

# నేటి ఢిల్లీకి సీఎం రేవంత్

## రేండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం



**హైదరాబాద్,జూలై20:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు.

**మా ఎమ్మెల్యేలు బెదిరించి చేర్చుకుంటున్నారు**

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్,జూలై 20:** మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృ ష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు.



**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**

**ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి**

## నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు





**హైదరాబాద్,జూలె20:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు.

## వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

**అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం**


**హైదరాబాద్,జూలై20:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకో వడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జా రీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.



## 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం

**అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష**

**హైదరాబాద్,జూలై20:** ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని అధికారులకు తెలిపారు. బ్జడెట్ సెషన్‌లో గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.



తెలంగాణ రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు కాటా సుధా రాణి సన్మానం



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గా శనివారం బుద్ధ భవన్ లో పదవి బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద ను సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమీన్పూర్ మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ కాటా సుధా రాణి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రావి పత్రం పై సాయి బాబా చిత్రం

**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గురుపౌర్ణమి పురస్కరించుకొని రావి ఆకు పై సాయి బాబా చిత్రాన్ని వేసి తన భక్తి ని చాటుకున్నారు. తూప్రాన్ పట్టణానికి చెందిన చిత్రలేఖణం ఉపాధ్యాయుడు బ్రహ్మచారి ఆదివారం గురు పౌర్ణిమ రోజు సందర్భంగా సాయి బాబా యొక్క చిత్రాన్ని రావి ఆకు పై వేసి భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆ భగవంతుని కృపా కటాక్షములు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# పల్టీలు కొట్టిన కారు ఇద్దరు మృతి





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కారు డివైడర్ ను డికొని బోల్తా పడి మహిళ మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ కు చెందిన కుటుంబం బాసరకు దర్శనం నిమిత్తం కారులో వెళ్లుచుండగా కాళ్లకల్ వద్దకు రాగానే డ్రైవర్ వాహనాన్ని డివైడర్ ను దికొట్టగా వాహనం పల్టీలు కొట్టి బోల్తా పడడం తో కారు లో ఉన్న అజారావు (55)అనే మహిళా అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన భాస్కర్ రావు(57) చికిత్స పొందుతూ మృతి చెందాడు.మిగతా వారికి స్వల్ప గాయాలవగా వారిని చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ అస్పత్రికి తరలించినట్లు మహిళా మృతదేహం ను శవపరీక్ష నిమిత్తం మార్చురికి తరలించినట్లు తెలిపారు. మృతురాలి కుమారడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# ముదిరాజ్ లను బీసీ ఏ లో కలపాలి : నత్తి మల్లేష్ ముదిరాజ్



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ముదిరాజ్ లను బీసీ ఏ లో కలపాలని ఎన్నికలల్లో ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలు వెంటనే ఆమాలు చేయాలనీ మనోహరాబాద్ తహసీల్దార్ కు ముదిరాజ్ మహాసభ నాయకులు నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్ళు నిండిన ముదిరాజ్ లకు ఆసరా పింఛన్ లు ఇవ్వాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కీ 1000 కోట్ల నిధులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, నాగభూషణం, నరేష్, గిరిధర్, సత్యనారయణ,నర్సింలు, సత్యనారాయణ,వెంకటేష్, సుధాకర్, రాజు,రమేష్, బాను తదితరులు పాల్గొన్నారు..

# వర్షాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై క్రాంతి కుమార్




**పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ అన్ని గ్రామాల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవసరమైతేనే ప్రయాణాలు చేయాలని కోరారు. అనవసరంగా ప్రజలు తిరగరాదని చెరువులు వాగుల వద్దకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆయన వివరించారు. అవసర సమయంలో 100 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు వెంటనే సహాయక చర్యలు చేపడతామని అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహించిన గ్రీన్ డే లో పాల్గొన్న కె.యం. ప్రతాప్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ 127** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో, స్కూల్ మేనేజ్మెంట్ వారు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.యం. ప్రతాప్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలను నాటాలన్నారు. పర్యావరాన్ని పరిరక్షించు కోవాలన్నారు.కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చని చెట్లు ఎంతో అవసరమన్నారు. వాటిని సంరక్షించుకోవాలన్నారు.

గ్రీన్ డే సెలబ్రేషన్స్ ను నిర్వహించినందుకు పాఠశాల మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినీ అరవింద్, అకాడమిక్ డైరెక్టర్ అబ్దుల్ కయుమ్ , కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయురాళ్లు పద్మజ,కృష్ణవేణి,రమ్యశ్రీ, జ్యోతి,మౌనిక,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చల్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ప్రేమ్ కుమార్:** వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతన్నలకు పంట రుణాలు రెండు లక్షల వరకు రుణమాఫీ చెప్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు వరంగల్ వేదికగా వాగ్దానం చేశారు. నేడు లక్ష రూపాయల వరకు వున్న రుణాలు తెలంగాణ రాష్ట్రంలో 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ కావడంతో నర్సాపూర్ నియోజకవర్గం వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి గ్రామస్తుల పక్షాన రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పెన్ రెడ్డి పోచయ్య నరసింహారెడ్డినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# 21 నుంచి తాసిల్దార్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి కార్యక్రమం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.** సంగారెడ్డి జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారందరూ వారి వారి తహసిల్దార్ కార్యాలయాల్లోని ఈనెల 21వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తార నీ కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు తాసిల్దార్లు అందుబాటులో ఉండి ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. సంగారెడ్డికి రాకుండా అందుబాటులో వారికి తాసిల్దార్ ఆఫీస్లు ఉంటాయని అక్కడే వినతి పత్రాలు ఇవ్వాలని ఆమె తెలిపారు.

# విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం

**-గౌతమ్ మోడల్ స్కూల్, కామారెడ్డి**




**వాస్తవ తెలంగాణ, కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** గౌతమ్ మోడల్ స్కూల్ కామారెడ్డి పాఠశాలలో విద్యార్థి నామరల ప్రమాణ స్వీకారోత్సవం శనివారం కనుల పండుగగా జరిగింది. పాఠశాల పుధానోపాధ్యాయులు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు ప్రమారి స్వీకారం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు పిన్న వయసు నుండీ నాయకత్వ లక్షరాలు నొల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జనరల్ ఎన్నికలు తలిపించే విధంగా విద్యార్థులకు ఓటింగ్ విధానాన్ని నేర్పించడం మంచి పరిణానుమన్నారు. విద్యార్థి నామలలు ఆకర్ణ శుద్ధితో పనిచేయాలని సూచించారు. 'జీవితంలో క్రమశిక్షణ ముఖ్యమని, దీనిని ప్రుతి ఒక్కరూ అలవర్చుకోహే- -లన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ పిన్సిపాల్ లక్ష్మిదేవి, హైస్కూల్ ఇన్వెర్డ్ సంతోష్, ప్రేమరి ఇన్చార్జ్ రేష్మ శ్రీ ప్రైమరీ ఇన్చార్జ్ ఝాన్సి రాణి, ఉపాధ్యాయులు, పిర్కట్టి సందివ్ పాల్గోన్నారు

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి



**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:**రాష్ట్ర మత్స్యకారుల సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బావిలాల సింగిల్ విండో డైరెక్టర్ పర్వతాలు నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి : గోదావరి అంజిరెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** బేషరతుగా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో రైతుల సంఖ్య తగ్గించడం సరికాదని చెప్పారు. రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకోవడంతో చాలామంది రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు.

# సమాజానికి ఐఐటి చదువులు చాలా అవసరం ఉంటుంది





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.** సంగారెడ్డి జిల్లా కంది మండలం ఐఐటీలో 13వ స్నాతకు ఉత్సవ సందర్భంగా నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, సమాజానికి ఐఐటిఎన్లు అవసరం ఎంతో ఉందని ఆయన తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐఐటి అంటే రైట్ ఆఫ్ ఇండియా గా మారిందని తెలిపారు. విద్యతోపాటు టెక్నాలజీ లోను విద్యార్థులు ముందుకు దూసుకెళ్తున్నారని ఐఐటీలు సమాజానికి ఎంతో గౌరవ సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఐఐటీలో చదివిన విద్యార్థులు రీసెర్చ్ లో దేశానికి ఎంతో సహకారం అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1,100మందికి విద్యార్థులకు పట్టాలను అందజేశారు.

# ఆత్మకూరు నుండి ఏటిగడ్డసంగెం ,మాలపాడ్ వరకు ధ్వంసమైన రోడ్డు నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలి

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గారికి వినతి**

**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారుసదాశివపేట్ మండలం ఆత్మకూర్ నుండి ఏటిగడ్డసంగెం మీదుగా మాలపాడ్ గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డివైఎఫ్ఐ కార్యదర్శి అనిల్ జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఏటిగడ్డసంగెం గ్రామంలో గుంతలమయమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ యువకులతో కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మేడమ్ కు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామం నుండి ఏటిగడ్డసంగెం మీదుగా మాలపాడు గ్రామం వరకు ఉన్న రోడ్డు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలమయం కావడంతో గ్రామ ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రానికి రాకపోకల సాగించాలంటే ఇదే దారి నుండి ప్రయాణించాలి.ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది.కానీ గుంతలమయమైన రోడ్డుతో బస్సు కూడ రావట్లేదు. అనేకమంది ఈ గ్రామాల విద్యార్థులు సరైన రవాణా సౌకర్యం లేనందున విద్యకు దూరమవుతున్నారు.



అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నుండి గ్రామాలకు వెళ్లాల్సిన రోడ్డు పూర్తిగా చెడిపోవడం జరిగింది వెంటనే ఈ చెడిపోయిన రోడ్లను బాగుచేసి నూతనంగా రోడ్లను నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం అదేవిధంగా చూడాలని కలెక్టర్ గారిని కోవడం జరిగింది అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్న ఈ రోడ్డు సరిగ్గా లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ఆత్మకూరు నుండి ఏటిగడ్డ సంఘం మీదుగా మాల పహాడ్ గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమై గుంతలమయమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సాయి శివ,గ్రామ యువకులు ప్రభు ప్రశాంత్ ప్రవీణ్ రాహుల్ శ్రీకాంత్ చరణ్,,నాగరాజు,మాణిక్యం,నవీన్,ప్రభాకర్,మల్లేషం,మోహన్ ,శ్రీకాంత్,రాజు,గణేష్,ప్రవీణ్,రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీ చెక్కును అందజేసిన - ఆవుల రాజిరెడ్డి



**మాసాయిపేట్, వాస్తవ తెలంగాణ:**
నర్సాపూర్ ఏ ఆర్ ఆర్ క్యాంప్ కార్యాలయంలో మాసాయి పేట్ మండల కేంద్రానికి చెందిన రాజుల విజయ అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు,వారి చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేసారు.
ఈ కార్యక్రమంలో మాసాయిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ రక్తదాతల పురస్కారాలను అందజేసిన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రక్తదాతలు...**
**రాష్ట్రవ్యాప్తంగా రక్తదానంలో సేవలు చేస్తున్న 73 మందికి సన్మాన కార్యక్రమం..**









శనివారం హైదరాబాదులోని ముషీరాబాద్ లో గల వైశ్యభవన్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్తదానంలో చేస్తున్న సేవలను గుర్తించి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో 73 మంది రక్తదాతలకు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాతల పురస్కారాలు 2024 ను రాజ్యసభ సభ్యులు,అనిల్ కుమార్ యాదవ్,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్,ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ బోర్డు అడ్వైజరీ బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా ల ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని, మెమొంటోతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యే ముఠా గోపాలు మాట్లాడుతూ ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానంలో సేవలు చేస్తున్న వారందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఐవిఎఫ్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో తలసేమియా చిన్నారుల కోసం 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడానికి కృషి చేసిన డాక్టర్ బాలు మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయాలని అన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //**
నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మాసాయిపేట్ మండలానికి చెందిన రాజుల విజయ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి చికిత్స కోసం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును ముఖ్యమంత్రి సహాయనిది నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్న ఎల్ఓసి డబ్బులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ దుర్గభవానిమాత ఫలహారం బండీ ఊరేగింపు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చెందిన అటీపాముల వారి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాత ఫలహారం బండి కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా పోతు రాజుల విన్యాసాలు యువకులు ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ పలహారం బండి కార్యక్రమం లో పోతురాజు విన్యాసాలు యువకులకు ఆటపాటలు అందరిని అలరించాయి ఫలహారం బండి స్థానిక దుర్గమ్మ గుడి వద్దకు కొనసాగుతుందని అటిపాముల వారి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు శ్రీకాంత్ తెలిపారు

## 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలిని ప్రభుత్వానికి డిమాండ్ సిపిఐ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోఅప్పటి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి అధ్వర్యంలో సదాశివపేట పట్టణ ప్రజలకు దాదాపు 5500 మందికి పట్టాలు పంపిణీ చేశారు. వాటికి. వెంటనే పొజిషన్ చూపించలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి వినోద రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. పట్టాలు పంపిణీ చేసిన కొద్దిరోజుల్లోనే ఎన్నికల్లో రావడం ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో జగ్గారెడ్డి ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది దాదాపు 10 ఏళ్ల నుంచి పేదవాడి సొంతింటికల కలగానే మిగిలిపోయింది. 2023 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోవచ్చింది 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూయించాలని సి పి ఐ రాష్ట్ర ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తున్నాము ఎన్నో సంవత్సరం నుండి పేదవాడు సొంత ఇంటి స్థలం కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారికి కలను తూర్పు ప్రకాష్ రెడ్డి సహకారం చేయాలని సిపిఐ వారికి విజ్ఞప్తి చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో శంకరప్ప, ముస్తఫా,యాకూబ్ అలి,దుర్గయ్య,పూలమ్మ రైమా బేగం.జ్యోతి,వెంకట్,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణని కాపాడాలి

### :మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ అన్నారు మన మహోత్సవంలో భాగంగా పట్టణంలోని మురుషదర్గా ఆవరణలో దాదాపు 200 మొక్కలు నాటారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి మొక్కను సంరక్షి%శీ%చుకోని వాలని సూచించారు మున్సిపల్ వైట్ చైర్మన్ చింతల గోపాల్ మున్సిపల్ కమిషనర్ ఉమా కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి మున్సిపల్ రాజేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చల్లంగా చూడు దుర్గమ్మ తల్లి న్యాయవాది సత్యనారాయణ గౌడ్.



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో పూర్వకాలంలో మహా శక్తివంతమైన క్షేత్రంగా వెలసిన దుర్గ భవాని మాతను దర్శించుకున్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ దుర్గ భవాని మాతను వేడుకుంటూ మా సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించి చల్లంగా చూడాలని వేడుకున్నారు, అదేవిధంగా సంగారెడ్డి నియోజకవర్గము అభివృద్ధి చెందడానికి శ్రీ తూర్పు జయప్రకాషరెడ్డి ని కలిసి సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క ఆషాడ మాస జాతర వేడుకలలోజాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు బోల్తా పడడంతో ఇద్దరు మృతి, పలువురికి గాయాలు





**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మద్దికుంట–ఆత్మకూర్ రోడ్డులోని లక్ష్మీ కాంత స్పిన్నింగ్ మిల్ ప్రాంతంలో ఎక్స .యూ. వీ 500 కారు ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే, పోలీసులు మరియు స్థానికులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు మరియు మృతదేహాలతో పాటు ,గాయపడిన వారందరినీ ఆసుపత్రులకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హామీలు కాదు అమలు చేయాలి

**ఇబ్రహీంపట్నం :** ఈ నెల 22న నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు వంశీ, తరంగ్ పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నంగవర్నమెంట్ జూనియర్ కళాశాలలో శనివారం పోస్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8214 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. రంగారెడ్డి జిల్లాకు 730 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేరికల మీద పెట్టిన అంత శ్రద్ధ.. విద్యార్థుల భవిష్యత్ మీద పెడితే విద్యార్థుల జీవితాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐఐ నాయకులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-అమ్మ మాట అంగన్వాడి బాట. -చిన్నారులకు అక్షరాభ్యాసం.**
**-నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్.**




**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//**అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకి అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ లో సిడిపిఓ హేమా భార్గవి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో విద్యాబోధన చేస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తున్నారని అభినందించారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల కాకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు పిల్లలు అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. పిల్లలతో పాటు, తల్లులు, గర్భిణీలకు పౌష్టికారం అందిస్తున్నారని వారందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం సీడీపీవో హేమ భార్గవి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో అంగన్వాడి టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యా బోధన చేయడంతో పాటు ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నారని సూచించారు. అనంతరం చెరువు కింది తండాలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,సరలకుమారి సంతోష మరియు టీచర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులు

**-మాభూమి మాకే కావాలి. -వ్యవసాయ పనులను సైతం పక్కన పెట్టినాం.**
**-కొండపోచమ్మ కాలువ నిర్మాణ పనులను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలి.**
**-భూమే మా జీవనాధారం.- చిన్నచింతకుంట రైతుల అవేదన.**

**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు దీక్ష చేస్తున్న మరోపక్క ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని భూ నిర్వాసిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండపోచమ్మ కాలువ నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారానికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న సమయంలో కూడా మా వ్యవసాయ పనులను పక్కనపెట్టి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని అన్నారు. కాలేశ్వరం కాలువ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం పేరుతో




మా భూములు ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఉన్న కొద్దిపాటి భూమి కూడా కొండపోచమ్మ కాలువ ద్వారా కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఓ పక్క భూములు కోల్పోయి రైతులు రిలే నిరాహార దీక్ష చేస్తుంటే మరో పక్క ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసిందని స్థానికి నాయకులు, ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రూపాయి చేతిలో పెట్టి వంద రూపాయలు గుంజుకున్నట్టు ప్రభుత్వం తీరు ఉందని తెలిపారు. రైతులను బాధ పెట్టడం ప్రభుత్వానికి అంత మంచిది కాదని, రైతులమంత ఏకమై ప్రభుత్వంపై తిరగబడే రోజులు వచ్చేవరకు పాలకులు ప్రభుత్వం చూడొద్దని హెచ్చరించారు. ఇకనైనా తమ బాధను అర్థం చేసుకొని తెలంగాణ ప్రభుత్వం మా భూమిని మాకే ఇవ్వాలని, భూమే మా జీవనాధారం అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్న మా కుటుంబాలను రోడ్డున పడేయొద్దని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు. ప్రభుత్వం స్పందించి కొండపోచమ్మ కాలువ నిర్మాణం పనులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని రైతులు తెలిపారు. ఈ దీక్షలో నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, హన్మంతు గౌడ్, వజ్జ పెంటయ్య, సుక్కయ్య, అంజ గౌడ్,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

1. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.
2. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.
3. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.
4. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.
5. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.
6. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు..
7. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.
8. కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.
9. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.
10. క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు..
11. గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.
12. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.

# ఏమయ్యా జగన్! టీడీపీ అధికారంలోకి వచ్చిన నెలకే నీకు రాష్ట్రపతి పాలన కావాలా?

## ఏపీ మంత్రి సత్యప్రసాద్ సెటైర్లు



**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏమీ బాగోలేవని.. ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని వైఎస్ జగన్ చేసిన డిమాండ్‌పై ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఏమయ్యా జగన్ రెడ్డి.. టీడీపీ అధికారంలోకి వచ్చిన నెల రోజులకే నీకు రాష్ట్రపతి పాలన కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. మీరు మాట్లాడే దానికి ఏమైనా అర్థం ఉందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఐదేళ్లలో ఏపీ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చింది మీరే కదా అని వైఎస్ జగన్‌పై అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఆనాడు మీకు రాష్ట్రపతి పాలన గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. మీకు 11 సీట్లు కూడా ఎందుకు ఇచ్చామా అని ప్రజలు పశ్చాత్తాపపడేలా మీ తీరుందని విమర్శించారు. ఢిల్లీలో ధర్నా చేసే ముందు ఆంధ్రాలోని గల్లీగల్లీలో నీ అరాచక పాలన అనవాళ్లకు కాళ్ల మీద పడి క్షమాపణ కోరితే ప్రజలు హర్షిస్తారని స్పష్టంచేశారు.పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్‌ను టీడీపీ కార్యకర్తలే హత్య చేశారని జగన్ చేసిన ఆరోపణలపైనా మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. రషీద్‌ను జిలానీ చంపడానికి రాజకీయాలకు సంబంధంల ఏదని.. గంజాయి మత్తులోనే హత్య చేశాడని నర్సరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారని చెప్పారు. తాను పెంచి పోషించిన గంజాయి మత్తులో చేసిన హత్యను టీడీపీ అంటగడుతూ జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు జిలాని టీడీపీ నేతలతో దిగిన ఫొటోలతో ఉన్నాయని.. వాళ్లపై కేసులు ఎందుకు పెట్టలేదని జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. అలా అయితే వైసీపీ హయాంలో జరిగిన అత్యాచార నిందితుల్లో సగం మంది జగన్‌తో సెల్ఫీలు దిగారని అన్నారు. వాళ్లతో పాటు జగన్‌పై కూడా రేప్ కేసులు పెట్టాలి కదా అని ఎద్దేవా చేశారు.

# కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం..

## వీడియో రికార్డ్ చేసి బ్లాక్‌మెయిల్

**భోపాల్:** ఒక బాలికను ముగ్గురు యువకులు కిడ్నాప్ చేశారు. కదులుతున్న కారులో ఒక వ్యక్తి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మరో వ్యక్తి వీడియో రికార్డ్ చేశాడు. ఆ బాలికను బ్లాక్‌మెయిల్ చేయసాగారు. వారి మాట వినకపోడంతో ఆ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ నేపథ్యంలో బాధిత బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 13 ఏళ్ల బాలిక 9వ తరగతి చదువుతోంది. ఏడాది కిందట చినూర్‌కు చెందిన ఒక యువకుడితో ఆమెకు స్నేహం ఏర్పడింది. అతడు తన ఇద్దరు స్నేహితులను ఆమెకు పరిచయం చేశాడు. దీంతో వారు సోషల్ మీడియాలో చాట్ చేసుకున్నారు.కాగా, జూన్ 1న బాలిక స్నేహితుడు తన ఫ్రెండ్స్‌తో కలిసి కారులో వచ్చారు. ఆమెను పిలిపించి కారులోకి బలవంతంగా ఎక్కించారు.

ఒక వ్యక్తి కారు డ్రైవ్ చేస్తుండగా వెనుక సీటులో ఉన్న బాలికపై ఆమె ఫ్రెండ్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. డ్రైవర్ పక్క సీటులో కూర్చొన్న మరో వ్యక్తి మొబైల్‌లో దీనిని రికార్డ్ చేశాడు. అనంతరం నిందితుడు వీడియో చూపించి ఆ బాలికను బ్లాక్‌మెయిల్ చేశాడు. ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. ఆమె మాట వినకపోవడంతో ఆ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు.మరోవైపు ఇది తెలుసుకున్న బాధిత బాలిక జరిగిన సంఘటనను తన కుటుంబానికి చెప్పింది. కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేశారు. బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తితో పాటు





అతడి స్నేహితుడ్ని అరెస్ట్ చేశారు. కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసులు వెతుకుతున్నారు. నిందితులంతా 18 నుంచి 20 ఏళ్ల యువకులని పోలీస్ అధికారి వెల్లడించారు.

# 9 రోజుల్లో 7 పుణ్యక్షేత్రాల సందర్శన-తెలుగు రాష్ట్రాల నుంచి

## భారత్ గౌరవ్ రైలు, టూర్ ప్యాకేజీ ఇదే

**హైదరాబాద్:** ఐఆర్సీటీసీ జ్యోతిర్లింగ దివ్య దక్షిణ యాత్రలో దక్షిణ భారతంలోని ప్రముఖ దేవాలయాలను 9 రోజుల్లో దర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే భారత్ గౌరవ్ రైలు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా... అరుణాచలం, రామేశ్వరం, త్రివేంద్రం, కన్యాకుమారి, తంజావూరు వెళ్తుంది.9 రోజుల్లో 7 పుణ్యక్షేత్రాల సందర్శన-తెలుగు రాష్ట్రాల నుంచి భారత్ గౌరవ్ రైలు దక్షిణ భారతదేశంలోని జ్యోతిర్లింగ క్షేత్రాలతో పాటు ప్రముఖ దేవాలయాలను దర్శించుకునేందుకు ఐఆర్సీటీసీ భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ ద్వారా 'దివ్య దక్షిణ యాత్ర' టూర్ ప్యాకేజీ అందిస్తోంది. తిరువణ్ణామలై - రామేశ్వరం - త్రివేంద్రం - కన్యాకుమారి-తంజావూరును కవర్ చేస్తూ, 2 తరగతులలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు టూర్ ప్యాకేజీ సికింద్రాబాద్ నుంచి అందుబాటులో ఉంది. 9 రోజుల పర్యటనలో ఏడు ముఖ్యమైన తీర్థయాత్రలను సందర్శించవచ్చు. టూర్ ప్యాకేజీ ప్రారంభ ధర రూ.14, 250.దివ్య దక్షిణ యాత్రలో కన్యాకుమారి, మధురై, రామేశ్వరం, తిరువణ్ణామలై, తంజావూరు, తిరుచ్చి, త్రివేంద్రం కవర్ చేస్తారు. తదుపరి పర్యటన ఆగస్టు 04న సికింద్రాబాద్ నుంచి ప్రారంభం అవుతుంది.సీట్ల సంఖ్య : 716 బోర్డింగ్ / డి-బోర్డింగ్ స్టేషన్లు సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట.ఒక్కొక్కరికీ ధరఎకానమీ -రూ 14250(పెద్దలకు)- రూ 13250( పిల్లలకు(5-11 సంవత్సరాలు))స్టాండర్డ్- రూ 21900- రూ




20700కంఫర్ట్- రూ 28450- రూ 27010ఈ యాత్రలో కవర్ చేసే ప్రముఖ దేవాలయాలుతిరువణ్ణామలై- అరుణాచలం ఆలయంరామేశ్వరం- రామనాథస్వామి ఆలయంమధురై- మీనాక్షి అమ్మ వారి ఆలయంకన్యాకుమారి- రాక్ మెమోరియల్, కుమారి అమ్మవారి టెంపుల్‌త్రివేంద్రం - శ్రీ పద్మనాభస్వామి ఆలయంతిరుచ్చి - శ్రీ రంగనాథస్వామి ఆలయంతంజావూరు - బృహదీశ్వరాలయం-01 : సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ రైలు బయలుదేరారు. తెలుగు రాష్ట్రాలలోని కాజీపేట, వరంగల్, విజయవాడ, నెల్లూరు...సహా పలు స్టేషన్లలో ప్రయాణికుల బోర్డింగ్ ఉంటుంది.-02 : తిరువణ్ణామలై స్టేషన్‌కు చేరుకున్న తర్వాత పర్యాటకులను పికప్ చేసుకుని హోటల్ కు తీసుకెళ్తారు. ఫ్రెష్ అయ్యాక అరుణాచలం ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తారు. అరుణాలేశ్వరుడి దర్శనం తర్వాత సాయంత్రం కుదల్‌నగర్‌కు వెళ్లడానికి తిరువణ్ణామలై స్టేషన్‌లో డ్రాప్ చేస్తారు.-03 : కూడల్‌నగర్ -రామేశ్వరం : కూడల్ నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గంలో రామేశ్వరానికి తీసుకెళ్తారు. అక్కడ హోటల్‌లో చెక్ ఇన్ చేస్తారు. ఫ్రెష్ అప్ అయిన తర్వాత స్థానిక దేవాలయాలను సందర్శించవచ్చు. రామేశ్వరంలో రాత్రి బస చేస్తారు.-04 : రామేశ్వరం - మధురై (కూడల్‌నగర్) : మధ్యాహ్న భోజనం తర్వాత రామేశ్వరం నుంచి మధురైకి బస్సులో బయలుదేరారు. మీనాక్షి అమ్మన్ ఆలయాన్ని సందర్శించుకుని, స్థానికంగా షాపింగ్ చేయడానికి సమయం ఉంటుంది. కన్యాకుమారి ప్రయాణానికి రైలు ఎక్కేందుకు కూడల్ నగర్ స్టేషన్‌లో డ్రాప్ చేస్తారు.-05 : కన్యాకుమారి : కొచ్చువేలి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గంలో కన్యాకుమారికి చేరుకుని హోటల్ లో దిగుతారు. కన్యాకుమారిలోని రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్ సందర్శిస్తారు. కన్యాకుమారిలో రాత్రికి బస చేస్తారు.-06 : కన్యాకుమారి - కొచ్చువేలి - తిరుచ్చి : కన్యాకుమారిలోని హోటల్ నుంచి చెక్ అవుట్ చేసి, రోడ్డు మార్గంలో త్రివేంద్రం బయలుదేరతారు. త్రివేంద్రంలోని అనంత పద్మనాభస్వామి దేవాలయం, కోవలం బీచ్ ను సందర్శించవచ్చు. తిరుచిరాపల్లికి వెళ్లడానికి కొచ్చువేలి స్టేషన్‌లో రైలు ఎక్కుతారు.-07 : తిరుచ్చి / తంజావూరు : తిరుచిరాపల్లి స్టేషన్‌కు రైలు చేరుకున్నాక...హోటల్ కి తీసుకెళ్తారు. హోటల్ లో ఫ్రెష్ అప్ అయిన తర్వాత శ్రీరంగం ఆలయాన్ని సందర్శిస్తారు.

# 1 రూపాయికే ప్యాడ్స్, 100 రూపాయల మాత్ర 50 కే దొరికేది ఎక్కడంటే




**హైదరాబాద్:** జనరిక్ మెడిసిన్ గురించి అవగాహన లేక తక్కువ ధరకే దొరకుతున్నా కూడా వాటిన వాడము. వాటి గురించి ఉన్న అపోహల గురించి తెల్సుకోండి.జనరిక్ మెడిసిన్‌జన ఔషధి కేంద్రాలు రోడ్డు పక్కన కనిపిస్తున్నా వాటిని పట్టించుకునేవాళుచాలా తక్కువ. ప్రజలకు తక్కువ ధరలకే మందులు అందించేందుకు వాటిని ప్రభుత్వం జన్ ఔషధి స్కీమ్ పేరుతో 2008 లో ప్రారంభించింది. చివరగా 2016 లో దీని పేరును ప్రధాన మంత్రి భారతీయ జన్ ఔషధి పరియోజన అని మార్చారు. ఇక్కడ అమ్మే మందులనే జనరిక్ మెడిసిన్ అంటారు. వీటి ధర బ్రాండెడ్ మందులకన్నా 50 నుంచి 90 శాతం తక్కువుంటుంది. అంటే బయట 100 రూపాయలు ఖరీదు చేసే మాత్ర ధర ఇక్కడ 50 నుంచి 10 రూపాయల్లో దొరకొచ్చు. అయితే అసలు వాటిని వాడితే బ్రాండెడ్ మందులు వాడిన ఫలితాలుంటాయా లేదా అనే సందేహంతో చాలా మంది వాటిని వాడట్లేదు. దీని గురించి నిజాలు తెల్సుకోవాల్సిందే.జనరిక్ మందులు అంటే ఏమిటి?ఒక కంపెనీ మందు కనిపెట్టిన తర్వాత దాని పేటెంట్స్ తీసుకుంటుంది. అంటే దాని ఫార్ములాను, తయారీ విధానాన్ని ఎవరైనా కాపీ కొట్టి అలాంటి మందులు తయారు చేస్తే వాళ్ల మీద చట్టపరమైన శిక్షలుంటాయి. అలా కనిపెట్టిన మందును ఒక బ్రాండ్ పేరు పెట్టి అమ్ముతుంది. అయితే ప్రభుత్వం ఈ పేటెంట్ హక్కులను 20 సంవత్సరాల వరకు ఇస్తుంది. అచ్చం ఒక రోడ్డుకు మనం కొన్ని సంవత్సరాలు టోల్ చెల్లించాక అది టోల్ ఫ్రీ అవుతుంది కదా.. అలాగే జెనరిక్ మెడిసిన్ అమ్ముతారు.

## కూలిన బిల్డింగ్ కొంత భాగం..

# మహిళ మృతి, ముగ్గురికి గాయాలు



**ముంబై:** భారీ వర్షాలకు పాత భవనంలోని కొంత భాగం కూలింది. ఈ సంఘటనలో ఒక మహిళ మరణించింది. ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. సుమారు 13 మందిని ఫైర్ సిబ్బంది రక్షించారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో గ్రాంట్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న పాత బిల్డింగ్‌లో కొంత భాగం కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాలను తొలగించి 13 మందిని రక్షించారు. ఈ సంఘటనలో ఒక మహిళ మరణించినట్లు పోలీసులు తెలిపారు. మరో ముగ్గురు గాయపడినట్లు వెల్లడించారు.కాగా, పాక్షికంగా కూలిన ఆ బిల్డింగ్‌లో మరికొన్ని భాగాలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో ఆ పాత భవనంలోని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిల్డింగ్‌లో కొంత భాగం కూలిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## జగన్ ఖ్యాతి ఢిల్లీకే కాదు.. ఈశాన్య రాష్ట్రాలకూ పాకింది..

# కేంద్రమంత్రి పెమ్మసాని ఎద్దేవా

**హైదరాబాద్:** వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢిల్లీలో ధర్నా చేస్తామని వైఎస్ జగన్ చేసిన ప్రకటనపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్ రోడ్లపైకి వస్తే రాష్ట్రానికి నష్టమే అని అన్నారు.పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్‌ను టీడీపీ కార్యకర్తలే హత్య చేశారని జగన్ చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి పెమ్మసాని ఖండించారు. మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జి చంద్రయ్యది నిజమైన రాజకీయ హత్య అని ఆయన తెలిపారు. వినుకొండలో హత్యకు కారణం ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ మాత్రమే అని స్పష్టం చేశారు. వినుకొండలో జరిగిన ఈ హత్యను కావాలని వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.ఏపీ గురించి ఢిల్లీలో మాట్లాడాలంటే అవమానకరంగా ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని అన్నారు. ఢిల్లీనే కాదు ఈశాన్య రాష్ట్రాలకు కూడా జగన్ ఖ్యాతి పాకిందని ఎద్దేవా చేశారు. జగన్ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిదని విమర్శించారు.ముంబై: భారీ వర్షాలకు పాత భవనంలోని కొంత భాగం కూలింది. ఈ సంఘటనలో ఒక మహిళ మరణించింది. ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. సుమారు 13 మందిని ఫైర్ సిబ్బంది రక్షించారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో గ్రాంట్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న పాత బిల్డింగ్‌లో కొంత భాగం కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాలను తొలగించి 13 మందిని రక్షించారు. ఈ సంఘటనలో ఒక మహిళ మరణించినట్లు పోలీసులు తెలిపారు. మరో ముగ్గురు గాయపడినట్లు వెల్లడించారు.కాగా, పాక్షికంగా కూలిన ఆ బిల్డింగ్‌లో మరికొన్ని భాగాలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో ఆ పాత భవనంలోని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిల్డింగ్‌లో కొంత భాగం కూలిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



## ఉన్నత పాఠశాలల పనివేళలు మార్పు..

# కొత్త టైమింగ్స్ ఇవే..!



**హైదరాబాద్ :** తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే.ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ.. 105కు చేరిన మృతుల సంఖ్య



**ఢాకా:** ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అంశంపై బంగ్లాదేశ్ యువత భగ్గుమంటున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. విద్యార్థి నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటి వరకు 105 మంది మరణించారు. మరో వైపు బంగ్లాదేశ్‌లో ఉన్న 245 మంది భారతీయ పౌరులు స్వదేశం తిరిగి వచ్చారు. బంగ్లాలో గత మూడు వారాల నుంచి నిరసనలు వెలువెత్తుతున్నాయి. శాంతియుత పరిష్కారం కోసం విద్యార్థులు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించాలని ప్రధాని షేక్ హసీనా తెలిపారు.బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో మరణించిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్‌లలో 30 శాతం కోటా కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అక్కడి వర్సిటీల విద్యార్థులు, ప్రజలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు బుధవారం రెండు బస్సులకు నిప్పు పెట్టారు.ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బులెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొన్నిచోట్ల అధికార అవామీ లీగ్ విద్యార్థి సంఘం నాయకులు.. ఆందోళనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణలు జరిగాయి. గురువారం రాంపురా ప్రాంతంలోని టెలివిజన్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో సహా చాలామంది చిక్కుకుపోయారు.

## 108 అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం..

# తల్లిబిడ్డ క్షేమం



**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని జూలూరుపాడు మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మానసఅనే నిండు గర్భిణి ) 108 అంబులెన్స్ ప్రసవించింది. ఆమెకు అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో విషయం తెలుసుకున్న
ఆశ వర్కర్ విజయ 108కు ఫోన్ చేయడంతో ఆమె జూలూరుపాడు 108 సిబ్బందికి సమాచారం అంద జేసింది.

## 2 గంటలకు కాళేశ్వరం ప్రాజెక్టు భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ సమావేశం.. హాజరుకానున్న మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్:** కాళేశ్వరం భద్రతపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ మరికాసేపట్లో కీలక సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు హాజరుకానున్నారు. వర్షాకాలం, వరదలు రాకముందే.. జూలై మొదటి వారంలోపే సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని ఈ ఏడాది మే 5న ఇచ్చిన నివేదికలో ఎన్‌డీఎస్‌ఏ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ రెండో వారంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీడబ్ల్యూపీఆర్ఎస్, సీఎస్ఎంఆర్ఎస్‌లతో సాంకేతిక పరీక్షలు చేయించాలని తెలంగాణ ప్రభుత్వంనిర్ణయించింది. అయితే వరద రావడంతో ఆ పరీక్షలు నిలిచిపోయాయి.కాగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి ఘోష్ కమిషన్ త్వరగా నివేదిక ఇవ్వాలని కోరింది. దాని ఆధారంగా తాము తుది నివేదిక ఇవ్వాలని, ప్రాజెక్టును కొనసాగించడమా లేదా కొత్త నిర్మాణానికి వెళ్లడమో సిఫార్సులు చేయాల్సి ఉందని కమిషన్ పేర్కొంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన సమాచారం లేకపోవడంతో తాము నివేదిక ఇవ్వలేకపోతున్నట్లు కమిషన్‌కు ఎన్‌డీఎస్‌ఏ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏని కోరింది. దీంతో శనివారం మధ్యాహ్నం 2గం.లకు సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్‌డీఎస్‌ఏ సమాచారం పంపించింది.

## ముద్దాయిని తీసుకొచ్చి ముఖ్యమంత్రిని చేశారు.. సీఎం రేవంత్ రెడ్డిపై బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడ్సన్ మాట్లాడుతూ.. కాలేజీల దగ్గర నిలబడి కాలేజీ ఆడపిల్లలకు లైటింగ్ కొట్టే వాడు సీఎం అయిందని పేర్కొన్నారు. 34 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి పని చేసిన నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీలో లేనందుకు సంతోష పడుతున్నానని తెలిపారు.నేను కాంగ్రెస్ పార్టీ సభ్యుడిని కాదు.. కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీలో సభ్యుడిని. గాంధీ ఆశ్రమంలో చరా? చుట్టడం నేర్చుకున్నవాడిని. నాది చరా? బ్యాచ్. కాంగ్రెస్ అధిష్టానంతో ఇంటర్నల్‌గా వర్క్ చేసిన వ్యక్తిని. దేశాభివృద్ధి గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు.. రెడ్ హ్యాండ్‌గా దొరికిన ముద్దాయిని తీసుకొచ్చి ముఖ్యమంత్రిని చేశారు. వీళ్లకేం ఖర్మ పట్టిందని బాధపడ్డాను. సరై టైం బాగాలేక సీఎంను చేశారనుకుందాం.. ముఖ్యమంత్రి వ్యవహారశైలి కుక్క తోక వంక మాదిరిగా ఉంది. కాంగ్రెస్ పార్టీని చూస్తుంటే జాలి వేస్తోంది. ఆ పార్టీలో ఇవాళ నేను సభ్యుడిగా లేనందుకు గర్వపడుతున్నాను. ఒక వేళ సభ్యుడిగా ఉంటే.. ఇవాళ నేను ఒక విలన్‌ను అయిపోయేవాడిని. ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను చంపేశారు. జీవిత కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి పోవద్దనే ఆలోచనకు వచ్చాను అని బక్క జడ్సన్ స్పష్టం చేశారు.

## చైనాలో ఆకస్మిక వరదలు..
### బ్రిడ్జ్ కూలి 11 మంది మృతి.. 30 మంది గల్లంతు



**బీజింగ్:** చైనాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మికంగా వచ్చిన వరదలతో.. శనివారం షాంగ్జీ ప్రావిన్సులో ఓ బ్రిడ్జ్ కూలింది. ఆ ప్రమాదం వల్ల 11 మంది మృతిచెందారు. మరో 30 మంది గల్లంతయ్యారు. జాసుయి కౌంటీలో ఉన్న డానింగ్ ఎక్స్‌ప్రెస్‌వే నుంచి నదిలో పడ్డ అయిదు వాహనాల నుంచి 11 మంది మృతదేహాలను వెలికితీసినట్లు చైనా మీడియా పేర్కొన్నది. అయితే ఈ ప్రమాదం వల్ల అదృశ్యమైన మరో 20 వాహనాల ఆచూకీ ఇంకా తెలియలేదు.ఈ ప్రమాదం పట్ల అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆరా తీశారు. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రస్తుతం దేశంలో వరద నియంత్రణ సమస్యాత్మకంగా ఉన్నట్లు జిన్‌పింగ్ తెలిపారు. అయితే స్థానిక ప్రభుత్వాలు బాధ్యతలు తీసుకుని , అన్నింటిని మానిటర్ చేయాలని ఆయన పేర్కొన్నారు.నేషనల్ ఫైర్ అండ్ రెస్క్యూ అథారిటీ.. బ్రిడ్జ్ కూలిన ప్రదేశానికి ప్రత్యేక బృందాన్ని పంపినట్లు చెప్పింది. రెస్క్యూ బృందంలో 859 మంది, 90 వాహనాలు, 20 బోట్లు, 41 డ్రోన్లు ఉన్నట్లు తెలిసింది.

## జగన్ ఢిల్లీలో కాదు.. చంద్రమండలంలో ధర్నా చేయాలి..
### బీజేపీ నేత భాను ప్రకాశ్ రెడ్డి సెటైర్లు



**హైదరాబాద్ :** వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢిల్లీలో ధర్నా చేస్తామని వైఎస్ జగన్ చేసిన ప్రకటనపై బీజేపీ నేత భాను ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో కాదు.. చంద్రమండలంలో ధర్నా చేయాలని అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని కోరాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన దాడులు, దారుణాలపై ఈ ధర్నాలో చెప్పాలని అన్నారు.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో ప్రజలపై జరిగిన దాడులను లోకమంతా చూసిందని భానుప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆందోళన ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌కే దక్కిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రాష్ట్రంలో శాంతి వాతావరణం కల్పించిందని తెలిపారు. కక్ష సాధింపులు కాదని.. అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌వైపు అడుగులు వేస్తుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఏపీలో జరిగిన అరాచకాలు దేశవ్యాప్తంగా చర్చగా మారాయని భానుప్రకాశ్ రెడ్డి తెలిపారు. కానీ ఇప్పుడు జగన్ మసిపూసి మారేడుకాయ చందంగా తమ మీద నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో శాంతి భద్రతలపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. విధ్వంసం చేసిన ఏ నాయకులను వదిలిపెట్టమని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఎన్టీఏ వెబ్‌సైట్‌లో పరీక్ష కేంద్రాల వారిగా నీట్ యూజీ ఫలితాలు రిలీజ్..




**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. ఇవాళ నీట్ యూజీ 2024 ఫలితాలను తన వెబ్‌సైట్‌లో ప్రచురించింది. నీట్ యూజీ ఫలితాలను లింక్‌లో చూడగలరు. పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూజీ ఫలితాలను వెల్లడించాలని సుప్రీంలో పిటీషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఆ కేసులో సుప్రీం తీర్పునిస్తూ.. పరీక్ష కేంద్రాల వారీగా మార్కులను వెల్లడించాలని ఎన్టీఏకు సుప్రీం ఆదేశించింది. ప్రతి సెంటర్, ప్రతి నగరానికి చెందిన ఫలితాలను రిజల్ట్స్‌ను డిక్లేర్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఆ ఆదేశాల ప్రకారమే ఇవాళ ఫలితాలను వెబ్‌సైట్‌లో రిలీజ్ చేశారు.జూలై 20 మధ్యాహ్నం 12 గంటల లోపు ఫలితాలను రిలీజ్ చేయాలని సుప్రీం గడువు విధించిన విషయం తెలిసిందే. అయితే అభ్యర్థుల గుర్తింపును మాత్రం గోప్యంగా ఉంచాలని సూచించింది. నీట్-యూజీలో అక్రమాలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పీబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది.

# మేడారంలో తీవ్ర విషాదం - సమ్మక్క ప్రధాన పూజారి ముత్తయ్య మృతి



**వరంగల్ :**మేడారంలో విషాదం నెలకొంది. సమ్మక్క ప్రధాన పూజారి అయిన మల్లెల ముత్తయ్య అనారోగ్య సమస్యలతో మృతి చెం దారు.సమ్మక్క ప్రధాన పూజారి ముత్తయ్య మృతి వన దేవతలు సమ్మక్క, సారలమ్మ సన్నిధి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సమ్మక్క ప్రధాన పూజారిగా వ్యవహరించిన మల్లెల ముత్తయ్య(50) శనివారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మేడారం సమ్మక్క ప్రధాన పూజారిగా వ్యవహరిస్తున్న మల్లెల ముత్తయ్య గత పది రోజల నుంచి జ్వరంతో బాధ పడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు వరంగల్ నగరంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ముత్తయ్యకు వైద్య సేవలు అందించిన అనంతరం కుటుంబ సభ్యులు ఆయనను ఇంటికి తీసుకు వచ్చారు. కానీ జ్వరం మాత్రం తగ్గకపోవడంతో ముత్తయ్య మంచానికే పరిమితం అయ్యాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి నుంచి జ్వరం ఎక్కువ కావడంతో శనివారం ఉదయం మరోసారి కుటంబ సభ్యులు వరంగల్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఉదయం 9 గంటల ప్రాంతంలో ముత్తయ్య తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. తీవ్రమైన దగ్గుతో నంజు కక్కుకుని ఇంటిలోనే సొమ్మసిల్లి పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు వచ్చి చూడగా, ముత్తయ్య చనిపోయి కనిపించాడు.మృతుడు ముత్తయ్యకు భార్య నాగమ్మతో పాటు కూతురు సాయి ప్రసన్న, కుమారుడు సాయికుమార్ ఉన్నారు. సమ్మక్క ప్రధాన పూజారి అయిన మల్లెల ముత్తయ్య తీవ్ర అనారోగ్యానికి గురై మరణించడంతో మేడారం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.అంతకుముందు మరో ఇద్దరుమేడారం సమ్మక్క ప్రధాన పూజారి ముత్తయ్య శనివారం చనిపోగా, అంతకు ఐదు నెలల ముందు కూడా అనారోగ్యానికి మరో పూజారి కూడా ప్రాణాలు కోల్పోయాడు. మేడారం జాతర ముగిసిన కొద్ది రోజులకే సమ్మక్క దేవత ప్రధాన పూజారులలో ఒకరైన సిద్ధబోయిన దశరథం(38) అనారోగ్యానికి గురయ్యాడు. కళ్లు తిరుగుతున్నాయని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు వెంటనే మేడారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు దశరథంను పరీక్షించి, వైద్య పరీక్షలు చేసి చికిత్స చేస్తుండగానే దశరథం ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు దశరథంకు భార్య విజయ, కుమారుడు అశ్విత్, కూతురు సాత్విక కూడా ఉన్నారు. ఇదిలాఉంటే దశరథం కుటుంబంలో దాదాపు ఏడాదికిందటే మరో విషాద ఘటన చోటుచేసుకుంది. మృతుడు సిద్ధబోయిన దశరథం సోదరుడైన సిద్ధబోయిన లక్ష్మణరావు కూడా అనారోగ్యంతోనే చనిపోయాడు. వీరిద్దరూ సమ్మక్క పూజారులే కాగా.. ఏడాదిన్నర కాలంలో ముత్తయ్యను కలుపుకొని ముగ్గురు పూజారులు మృతి చెందడం మేడారంలో విషాదాన్ని నింపింది.ముగ్గురు పూజారులు కూడా అనారోగ్యానికి గురై మరణించడంతో గ్రామంలో కలకలం రేపింది. కాగా ఏజెన్సీ ఏరియాలోని చాలా గ్రామాల్లో వర్షాల నేపథ్యంలో విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నట్లు తెలుస్తోంది. దీంతోనే ప్రభుత్వం స్పందించి జ్వరాల బారిన పడిన వారికి వైద్య సహాయాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అనారోగ్యం, జ్వరంతో మరిన్ని మరణాలు సంభవించకుండా తగిన చొరవ తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఖమ్మంలో ఎడతెరపిలేని వాన - భద్రాచలం వద్ద 30 అడుగులు దాటిన గోదావరి

**ఖమ్మం :**ఖమ్మం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరిగిపోతోంది.భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.ఇప్పటికే పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తడంతో గండిపడి దిగువన ఉన్న ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో 4 వేల కుటుంబాలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది.మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం ఉధృత రూపం దాలుస్తోంది. ప్రస్తుతం 30.5 అడుగుల కు నీటిమట్టం చేరింది. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో గోదావరి నీటిమట్టం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సిడబ్ల్యుసి అధికారులు హెచ్చరిస్తున్నారు. 2022లో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి అల్లకల్లోలం సృష్టించింది. తాజాగా అదే స్థాయికి గోదావరి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిన్న



సాయంత్రం 26 అడుగుల మేరకు చేరిన నీటిమట్టం ఉదయానికి అమాంతం 30 అడుగులు దాటింది. 43 అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉంది. గోదావరి మరింతగా పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులతో సమీక్షిస్తున్నారు.గోదావరి పరివాహక ప్రాంత మండలాల్లో ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద పోటెద్దుతోంది. 20 గేట్లను ఇప్పటికే పైకెత్తి వరద నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 72 అడుగులు కాగా ఇప్పటికే 70 అడుగులకు నీరు చేరింది. దీంతో గేట్లను ఎట్టాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.

కిన్నెరసానికి వరద..భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. అధికారులను ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.కిన్నెరసాని నది గేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని తెలియజేసారు. అనంతరం రాజాపురం, యానాంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ ను ఆయన సందర్శించారు.

# కాళోజీ కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలి
## ప్రొఫెసర్ కంచ అయిలయ్య డిమాండ్




**వరంగల్ :**వరంగల్ నిర్మిస్తున్న కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలని ప్రొఫెసర్ కంచె అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాయింట్ గా చుక్క సత్తయ్యగద్దర్ కళాక్షేత్రంగా నామకరణం చేయాలన్నారు.కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలి - కంచె అయిలయ్య డిమాండ్వరంగల్ నగరంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రంపై ప్రొఫెసర్ కంచ అయిలయ్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. కాళోజీ కవి మాత్రమేనని, కళాక్షేత్రాలకు కేవలం కళాకారుల పేరు మాత్రమే పెట్టాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం మొదటి నుంచి కళాక్షేత్రానికి కాళోజీ పేరు పెట్టాలని నిర్ణయించుకుందని, ఇది కులతత్వం కాదా అని ప్రశ్నించారు. కళాక్షేత్రానికి కళాకరుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ పెట్టాలని, లేదా ఓరుగల్లుకు చెందిన చుక్క సత్తయ్య లాంటి కళాకారుల పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రొఫెసర్ కంచ అయిలయ్య కామెంట్స్ ఓరుగల్లులో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హొటల్ లో 'తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర' అనే అంశంపై వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచ అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాక్షేత్రాలకు కళాకారుల పేరు మాత్రమే పెట్టాలని, గద్దర్ కళాకారుడు కాబట్టి కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాళోజీ నారాయణరావు కళాకారుడు కాదని, కేవలం కవి మాత్రమేనన్నారు. అందుకే కాళోజీ పేరును లైబ్రరీలకు పెట్టాలన్నారు. ఓరుగల్లులో చుక్క సత్తయ్య, సారంగపాణి, శంకర్ లాంటి కళాకారులు ఎందరో ఉన్నారని, అయినా వారి పేర్లు పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కళాక్షేత్రానికి కాళోజీ పేరు కాకుండా గద్దర్ పేరు పెడితేనే దేశ వ్యాప్తంగా పేరు వస్తుందని చెప్పారు. లేనిపక్షంలో జాయింట్ గా చుక్క సత్తయ్య గద్దర్ కళాక్షేత్రంగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో మరో పోరాటం తప్పదురాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం, రాజముద్ర, తెలంగాణ గీతాన్ని మార్చినట్టే కాళోజీ క్షేత్రం పేరు కూడా మార్చాలని ప్రొఫెసర్ కంచ అయిలయ్య డిమాండ్ చేశారు. కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టడంతో పాటు అందులో ఏర్పాటు చేయాలన్నారు.

# శిశువు బొడ్డుతాడు ఎప్పుడు ఊడుతుంది?
## ఈ తప్పులు చేస్తే ఇన్ఫెక్షన్లు రావచ్చు

**హైదరాబాద్ :** పుట్టిన పసికందులకుండే బొడ్డుతాడు సహజంగానే ఊడిపో తుంది. అయితే దాని విషయంలో కొన్ని తప్పులు చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.బొడ్డుతాడు సంరక్షణ విషయంలో జాగ్రత్తలుతల్లి కడుపు నుంచి బయటికి వచ్చిన శిశువుకు బొడ్డు త్రాడు అవసరం ఇక లేనట్లే. కానీ శిశువు శరీరం నుంచి దానికదే ఊడిపోవడానికి కాస్త సమయం పడుతుంది. ఈ విషయంలో అజాగ్రత్తగా ఉన్నా, కొన్ని అపోహలు నమ్మినా కూడా శిశువు ఇన్ఫెక్షన్ల బారిన పడే



అవకాశం ఉంటుంది. ఈ బొడ్డు తాడు ఎప్పుడు ఊడుతుంది? దాని విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెల్సుకోండి. బొడ్డు తాడు అంటే ఏమి టి?పొట్టలో ఉన్నప్పుడు శిశువుకు ఇది ఒక ప్రాణదాత లాంటిది. మావితో శిశువును కలిపేది ఇదే. తల్లి శరీరం నుంచి ఆక్సీజెన్, పోషకాలను బిడ్డకు చేరవేస్తుంది. శిశువు పుట్టగానే ఇక దాని అవసరం లేదు కాబట్టి దీన్ని కత్తిరించేస్తారు. అయినా కొన్ని రో జుల పాటూ అది శిశువు శరీరానికి అతుక్కునే ఉంటుంది.

## అమెజాన్? సేల్?లో ఐఫోన్? 15పై భారీ డిస్కౌంట్?.. కొనాల్సిందే!

**హైదరాబాద్ :** అమెజాన్? ప్రైమ్? డే సేల్?లో ఐఫోన్? 15పై భారీ డిస్కౌంట్లు లభిస్తున్నాయి. ఆ వివరాలను ఇక్కడ చూసేయండి..ఋఐఫోన్? 15పై భారీ తగ్గింపు..ఐఫోన్? 15 కొనాలంటే ఇక ఐఫోన్? 16 లాంచ్ వరకు ఎదురుచూడాల్సిన పని లేదు.? అమెజాన్ ప్రైమ్ డే సేల్?లో యాపిల్ ఐఫోన్ 15 ధర భారీగా తగ్గింది. ఇది ఇప్పుడు దాని అసలు ధర రూ .79,900 నుంచి రూ .70,900 కు లభిస్తోంది. ఈ గణనీయమైన 11% డిస్కౌంట్ ప్రస్తుతం అమెజాన్?లో



అందిస్తున్నారు. స్మార్ట్?ఫోన్? అప్?గ్రేడ్? చేయాలని చూస్తున్న వారికి ఇది మంచి ఆప్షన్? అవుతుంది. ఈ తగ్గింపుతో, ఐఫోన్ 15 అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన పనితీరును తక్కువ ధరలో కోరుకునేవారికి ఆకర్షణీయమైన ఆప్షన్? అందిస్తుంది.ఐఫోన్ 15 దాని మునుపటి కంటే అనేక అధునాతన ఫీచర్లు, మెరుగైన పర్ఫార్మెన్స్?ని ప్రవేశపెట్టింది. డైనమిక్ ఐలాండ్? చేర్చడం చాలా ముఖ్యమైన ఆప్డేట్?గా భావించవచ్చు. ఈ వినూత్న ఫీచర్ వినియోగదారులు వారి ప్రస్తుత పనులకు అంతరాయం కలిగించకుండా కాల్స్, రైడ్ స్టేటస్?లు, విమాన సమాచారం, మరెన్నో గురించి తెలియజేయడానికి, అలర్ట్స్, లైవ్ యాక్టివిటీస్?తో నిరాటంకంగా కాన్వర్జేషన్స్?ని అనుమతిస్తుంది.డిజైన్ అండ్ లుక్స్%డిజైన్ పరంగా ఐఫోన్? 15 కలర్ ఇన్?ఫ్యూజ్డ్? గ్లాస్, అల్యూమినియం బిల్ట్? మోడ్రన్ లుక్?ను కలిగి ఉంది. ఈ కొత్త డిజైన్ దృశ్యపరంగా ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా ఆచరణాత్మకంగా కూడా ఉంటుంది. స్ప్లాష్?, వాటర్?, ధూళి నిరోధకతను అందిస్తుంది. డివైస్ ముందు భాగంలో సిరామిక్ షీల్డ్ ఉంటుంది. ఇది సాధారణ స్మార్ట్?ఫోన్ గ్లాస్ కంటే బలంగా ఉంటుంది. అదనంగా, 6.1 ఇంచ్? సూపర్ రెటీనా ఎక్స్?డీఆర్? డిస్ప్లే ఐఫోన్ 14తో పోలిస్తే ప్రత్యక్ష సూర్యరశ్మిలో రెట్టింపు ప్రకాశవంతంగా రూపొందించడం జరిగింది. ఇది విజిబిలిటీ, యూజర్? ఎక్స్?పీరియెన్స్?ని పెంచుతుంది. బేసిక్ పే రూ.15 వేల నుంచి రూ.25 వేలకు.. బడ్జెట్లో ప్రకటించే ఛాన్స్!ఐఫోన్? 15 స్మార్ట్?ఫోన్?లోని 48 ఎంపీ మెయిన్ కెమెరాతో కెమెరా ఫోటోగ్రఫీ సామర్థ్యాలను గణనీయంగా అప్?గ్రేడ్ చేశారు. ఇది సూపర్ హై రిజల్యూషన్ చిత్రాలను అందిస్తుంది. 2ఎక్స్ ఆప్టికల్-క్వాలిటీ టెలిఫోటో లెన్స్?ని చేర్చడం వల్ల వినియోగదారులు వివరణాత్మక క్లోజప్ షాట్లను సులభంగా క్యాప్చర్ చేయవచ్చు. ఇంకా, నెక్స్ట్? జెన్? పోర్ట్రెయిట్ మోడ్ మెరుగైన వివరాలు, రంగు ఖచ్చితత్వంతో పోర్ట్రెయిట్లను సంగ్రహించే సామర్థ్యాన్ని అందిస్తుంది.

### 'రియల్? ఎస్టేట్?లో భారీ సంస్కరణలు కావాలి'- నిర్మల బడ్జెట్?పై ఆశలు



**హైదరాబాద్ :** బడ్జెట్? 2024పై రియల్? ఎస్టేట్? రంగం భారీ అంచనాలు పెట్టుకుంది. భారీ సంస్కరణలు కావాలని కోరుతోంది.రియల్? ఎస్టేట్? లో భారీ సంస్కరణలు కావాలి!కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? జులై 23న ప్రవేశపెట్టే బడ్జెట్? 2024పై భారీ అంచనాలు ఉన్నాయి. మోడీ 3.0లో తొలి బడ్జెట్? కావడంతో మధ్య తరగతి ప్రజల నుంచి బడా పారిశ్రామికవేత్తల వరకు అందరు, అన్ని రంగాల వారు భారీ ఆశలు పెట్టుకున్నారు. మరీ ముఖ్యంగా రియల్? ఎస్టేట్? వ్యాపారంలో కీలక సంస్కరణల అవసరం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్?కమ్? ట్యాక్స్? చట్టాల్లో రిబేట్? విషయంపై ప్రభుత్వం ఆలోచించాలని ప్రముఖ రియల్? ఎస్టేట్? డెవలపర్స్? సంస్థ సత్వా గ్రూప్? ఎండీ బిజయ్? అగర్వాల్? అభిప్రాయ పడ్డారు." ప్రధానమంత్రి ఆవాస్? యోజన కింద చౌకైన ధరలకు ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహి స్తుండటం సంతోషకరం. మధ్య తరగతి ప్రజలకు కొత్త ఇళ్ల పథకం కలిసొస్తుంది. 'అందరికి ఇల్లు' అనే కాన్సెప్ట్?కి ఈ చర్యలు మద్దతిస్తాయి. సొంతింటి కల నెరవేర్చుకు నేందుకు ప్రజలకు ఇదొక మంచి అవకాశంగా ఉంటుంది," న్నారు.అఫోర్డిబుల్? హౌజింగ్? రంగంలో డెవలపర్స్? ప్రవేశించడం కోసం ఇన్?కమ్?

# ప్రాంతీయ పార్టీల ఆదాయంలో టాప్

## ఖర్చుల్లో వైసీపీ సెకండ్ ప్లేస్, లెక్కలివే..!

**హైదరాబాద్ :** అత్యధిక ఆదాయం ఉన్న ప్రాంతీయ పార్టీల్లో బీఆర్ఎస్ మొదటి స్థానంలో(రూ.737.67 కోట్లు) నిలిచింది. ఖర్చు చేయటంలో టీఎ ంసీ ఫస్ట్ ప్లేస్ లో ఉంది.ఆదాయంలో బీఆర్ఎస్ టాప్2022-23 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన ప్రాంతీయ పార్టీల ఆదాయ జాబితాలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) టాప్ ప్లేస్ లో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో బీఆ ర్ఎస్‌కు రూ. 737.67 కోట్ల ఆదాయం వచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదాయ, వ్యయ నివేది కలను సమర్పించిన 39 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయంలో ఇది 42.38 శాతానికి సమానంగా ఉంది.ప్రాంతీయ రాజకీయ పార్టీల ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదికను విడు దల చేసింది. ఇందులో ఆయా రాజకీయ పార్టీల ఆదాయంతో పాటు ఖర్చుల వివరా లను పేర్కొంది.ఖర్చు చేయటంలో పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీ తృణ మూల్ కాంగ్రెస్ రూ.181.18 కోట్లతో తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ.79.32 కోట్లతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వ ంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంది. రూ.57.47 కోట్ల ఖర్చుతో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో రూ.52.62 కోట్లతో డీఎంకే నిలవగా. రూ.31.41



కోట్లతో సమాజ్‌వాది పార్టీ ఉంది.ఆదాయంలో టీఎంసీది సెకండ్ ప్లేస్ప్రాంతీయ పార్టీల ఆదాయ, వ్యయాలపై ఏడీఆర్ నివేదికను విడుదల చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 57 ప్రాంతీయ పార్టీలలో 39 పార్టీల ఆదాయ, వ్యయాలను ఇందులో పేర్కొంది. పార్టీ తర్వాత అత్యధిక ఆదాయాన్ని (రూ. 333.45 కోట్లు) కలిగి ఉంది. డీఎంకే రూ. 214.3 కోట్లతో మూడో స్థానంలో నిలవగా 181 కోట్ల రూపాయలు ఉన్న బీజేడీ నాలుగో స్థానంలో నిలిచింది.39 ప్రాంతీయ పార్టీల మొత్తం ప్రకటిత ఆదాయం రూ. 1,740.4 కోట్లుగా ఉందని ఏడీఆర్ తన విశ్లేషణలో బహిర్గతం చేసింది. ఇందులో మొదటి ఐదు పార్టీల ఆదాయమే రూ. 1,541.3 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. రాజకీయ పార్టీల వార్షిక ఆడిట్ చేసిన ఖాతాలను సమర్పించడానికి ఎన్నికల సంఘం అక్టోబర్ 31, 2023ని గడువుగా నిర్ణయించింది. అయితే వీటిలో 16 ప్రాంతీయ పార్టీలు మాత్రమే కాలపరిమితికి కట్టుబడి ఉన్నాయి. 23 పార్టీలు తమ నివేదికలను ఆలస్యంగా సమర్పించాయని ఏడీఆర్ వివరించింది.శివసేన శిందే వర్గం, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్, జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఉద్ధవ్ శివసేన వంటి ప్రముఖ పార్టీలు సహా 18 ప్రాంతీయ పార్టీల 2022-23 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదికలు కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో లేవని ఏడీఆర్ పేర్కొంది.బీఆర్ఎస్‌కు ఖర్చులు పోనూ అత్యధికంగా రూ.680.20 కోట్ల ఆదాయం మిగిలిందని ఏడీఆర్ పేర్కొంది. బిజూ జనతాదళ్‌కు రూ.171.06 కోట్లు, డీఎంకేకు రూ.161.72 కోట్ల ఆదాయం దక్కింది.ఇక 20 ప్రాంతీయ పార్టీలు తమ ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువయ్యాయని పేర్కొన్నట్లు ఏడీఆర్ తన నివేదికలో ప్రస్తావించింది. కర్ణాటకకు చెందిన జేడీఎస్ పార్టీ తమ ఆదాయం కంటే ఖర్చులు 490.43 శాతం ఎక్కువ ఉన్నాయని వెల్లడించినట్లు తెలిపింది.ఆయా రాజకీయ పార్టీలకు ప్రధానంగా స్వచ్ఛంద విరాళాలు, ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే ఆదాయం వచ్చినట్లు ఏడీఆర్ తెలిపింది. వీటి విలువనే మొత్తం రూ. 1,522.46 కోట్లు లేదా మొత్తం ఆదాయంలో 87.4 శాతంగా ఉందని విశ్లేషించింది.

# ప్రయాణికులకు అలర్ట్... సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి వెళ్లే ప్రత్యేక రైళ్లు పొడిగింపు



**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను పొడిగించింది. సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటు పలు ప్రాంతాల నుంచి ఈ రైళ్లు సేవలు అందిం చనున్నాయి.ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అప్డేట్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోని ఇప్పటికే పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టగా... తాజాగా పలు ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రూట్ల వివరాలు, తేదీలను పేర్కొంది.రైళ్ల వివరాలు.సికింద్రాబాద్ నుంచి పట్నా మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలును పొడిగించినట్లు దక్షిమ మధ్య రైల్వే ప్రకటన చేసింది.5 ఆగస్టు నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రతి సోమ, బుధవారాల్లో ఈ ప్రత్యేక రైలు సేవలు అందిస్తుందని పేర్కొంది.

ఇక హైదరాబాద్ - పట్నా మధ్య నడిచే ప్రత్యేక రైలు సర్వీస్ ను కూడా పొడిగించింది. ఆగస్టు 7 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతి బుధవారం నడుస్తుందని పేర్కొంది.ఇక సికింద్రాబాద్ - పాట్నా మధ్య నడిచే రైలును కూడా పొడిగించారు.ఆగస్టు 9వ తేదీ నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు ఈ ట్రైన్ సేవలు అందిస్తుంది. ప్రతి శుక్రవారం రాకపోకలు ఉంటాయి.దానాపూర్-సికింద్రాబాద్ (03225) రైలు ఆగస్టు ఒకటి నుంచి సెప్టెంబర్ 26 వరకు ప్రతి గురువారం నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇక సికింద్రాబాద్ %-% దానాపూర్ (ట్రైన్ నెంబర్ 3226) రైలు ఆగస్టు 4 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి ఆదివారం రైలు నడుస్తుందని పేర్కొంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ రైళ్లను పొడిగించినట్లు తెలిపింది. ఈ సేవలను ప్రయాణికులు వినియోగి ంచుకో వాలి కోరింది.దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయ ంరైలు ప్రయాణికులకు ఊరటని చ్చేలా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సంఖ్య తగ్గిపోవడం, ఆదాయం లేకపోవడం, రైలు ప్రయాణ సమయం గణనీయంగా పెరగడం వంటి కారణాలతో పలు స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల్ని నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు రైల్వే స్టేషన్లను పూర్తిగా మూసేశారు. దీనిపై ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమైనా రైల్వే శాఖ వెనక్కి తగ్గలేదు.మరోవైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు గతంలో ఇచ్చిన అనుమతుల గడువు ముగియడంతో రాకపోకలు ఆగిపోతాయని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 69 రైళ్లకు అయా స్టేషన్లలో రాకపోకల్ని మరికొంత కాలం పొడిగిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది.రైళ్ల రద్దుపై ప్రయాణికులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు తాత్కాలికంగా మరికొంత కాలం పాటు అయా స్టేషన్లలో వాటిని ఆపేందుకు రైల్వేశాఖ అనుమతి ఇచ్చింది. ఈనెల 19 నుంచి 29 వరకు మొత్తం 69 రైళ్లకు గతంలో జారీ చేసిన గడువు ముగుస్తోంది.ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉన్న స్టేషన్లలో రైళ్లను ఆపేందుకు అనుమతిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లు కొత్తగా మరో 30 స్టేషన్లలో ఇకపై ఆగుతాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మొత్తం 60 రైళ్లకు కొత్తగా హాల్టింగ్ ఇవ్వగా, ఇందులో విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే రైళ్లు 40కి పైగా ఉన్నాయి. ఈ సదుపాయం ప్రయోగాత్మకంగానే అమల చేస్తున్నామని, ప్రయాణికుల డిమాండ్‌తో పాటు ప్రయాణించే వారి సంఖ్యను బట్టి తర్వాత పునరాలోచన చేయాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

# ప్రసవం తర్వాత వచ్చిన నడుంనొప్పి తగ్గట్లేదా?

# నొప్పి తగ్గించే మార్గాలివే

**హైదరాబాద్ :** ప్రెగ్నెన్సీ, ప్రసవం రెండింటి వల్ల మహిళ శరీరంలో చాలా మార్పులు వస్తాయి. బరువు పెరగడం, హార్మోన్లలో మా ర్పులు, స్వత ంత్రంగా కదల్లేక పోవడం లాంటి ఎన్నో మా ర్పులు వస్తాయి. సిజేరియన్ డెలివరీ తర్వాత వెన్నెముక మీద పడే ప్రభావం వల్ల నడుం నొప్పి రావచ్చు. దీని చిట్కాలు తెల్సు కోండి.డెలివరీ తర్వాత నడు ంనొప్పి తగ్గించే మార్గాలుసిజేరియన్ డెలివరీ తర్వాత వచ్చే నడుం నొప్పి విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవ సరం. డెలివరీ తర్వాత వెంటనే మొదలై ఈ నొప్పి కొన్ని రోజులు, వారాలు, నెలలు ఉం టుంది. డెలివరీ కోసం చేసిన కోత గాయం మానడానికే చాలా ఓపిక, నొప్పి భరించాల్సి వస్తుంది. పూర్తిగా కోలుకోకముందే నడుం నొప్పి వచ్చి ఇంకా కష్టతరం చేస్తుంది. అసలు నడుం నొప్పి ఎందుకు వస్తుంది? దాన్నుంచి బయటపడే మార్గాలేంటో చూద్దాం.డెలివరీ తర్వాత నడుము నొప్పి తగ్గించే చిట్కాలు:కూర్చునే భంగిమ: సిజేరియన్ డెలివరీ తర్వాత వచ్చే నడుము నొప్పికి మంచి నివారణ కూర్చునే స్థితిలో మార్పు. కూర్చున్నప్పుడు వెన్ను నిటారుగా ఉండేలా చూడాలి. అవసరమైతే వెనకాల దిండు పెట్టుకోవాలి. నిలబడ్డప్పుడు పాదాలు రెండు సమాన దూరంలో పెట్టాలి. ముం దుకు లేదా వెనక్కి వంగడం చేయకూడదు. వీటివల్ల నడుం నొప్పి తగ్గుతుంది.బరువులు ఎత్తేటప్పుడు:శిశువును ఎత్తుకునేటప్పుడు, ఏవైనా బరువులు ఎత్తేటప్పుడు నడుం మీద ప్రభావం పడుతుంది. కాబట్టి బరువులు ఎత్తేటప్పుడు నేరుగా వంగకుండా మోకాళ్లను కాస్త వంచాలి, స్క్వాట్స్ చేస్తున్నట్లు వంగి బరువులు ఎత్తాలి. దీనివల్ల నడుము మీద ఒత్తిడి తగ్గుతుంది. అలాగే నిటారుగా ఉండాలి. మీ కాళ్లలోనే బారమంతా వేసి బరువులెత్తాలి.వ్యాయామాలు:సిజేరియన్



తర్వాత కాస్త కోలుకోగానే చిన్న చిన్న వ్యాయామాలు చేయడం మొదలు పెట్టాలి. మీ కండరాల్ని బలోపేతం చేయడానికి వ్యాయామం అవసరం. వాకింగ్ లాంటివి మొదలు పెట్టాలి. పెల్విక్ ఫ్లోర్ ఎక్స ర్‌సైజులు, కీగిల్ ఎక్సర్‌సైజులు చేయడం వల్ల నడుం నొప్పి తగ్గుతుంది. కాపడం: నడుం నొప్పి తగ్గడానికి హీటింగ్ ప్యాడ్ వాడొచ్చు. వెచ్చగా కాపడం పట్టడం వల్ల కండరాలు విశ్రాంతి పొందుతాయి. రక్త ప్రసరణ పెరుగుతుంది. లేదంటే చల్లగా ఉండే ఐస్ ప్యాక్ పెట్టడం వల్ల కూడా ఇన్ఫ్లమేషన్ తగ్గి నొప్పి తగ్గుతుంది. విశ్రాంతి:విశ్రాంతి, నిద్ర వల్ల మీ శరీరం నొప్పి నుంచి కోలుకుంటుంది. కాబట్టి వీలైనప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరి. అలాగే మీరు నిద్రపోయే పరుపు కూడా సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. తలగడ వాడటం వల్ల కూడా వెన్ను నొప్పి తగ్గించుకోవచ్చు.సపోర్ట్ ఇచ్చే బెల్టులు:నడుముకు బెల్ట్, బైండర్ లాంటివి వాడటం వల్ల కూడా నొప్పి తగ్గుతుంది. ఇవి పొత్తికడుపు, వెన్ను కండరాలకు మద్దతిస్తాయి. దానివల్ల నడుం నొప్పి క్రమంగా తగ్గిపోతుంది. వీటిని పెట్టుకోవడం వల్ల కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు భంగిమ కూడా సరిగ్గా ఉంటుంది .సిజేరియన్ తర్వాత నడుం నొప్పి రావడానికి కారణాలు:హార్మోన్ల మార్పులు :ప్రెగ్నెన్సీలో సమయంలో కటి ప్రాంతం పెద్దగా, సులభంగా సాగడానికి కొన్ని రకాల హార్మోన్లు విడుదలవుతాయి. ఇది శరీరాన్ని డెలివరీ కోసం సిద్ధం చేస్తుంది. కటి ప్రాంతంలో ఉండే లిగమెంట్లను ఈ హార్మోన్ ప్రభావితం చేస్తుంది. దీనివల్ల నడుం నొప్పి రావడం కూడా మొదలవుతుంది. డెలివరీ తర్వాత కొన్ని నెలలకు ఈ లిగమెంట్లు ముందులాగా మారిపోతాయి.పిల్లల్ని ఎత్తుకోవడం:సిజేరియన్ తర్వాత నొప్పి పిల్లల్ని ఎత్తుకోవడం వల్ల మరింత ఎక్కువవుతుంది.

## సాధారణ స్థితికి ఎయిర్‌లైన్ సిస్టమ్స్.. పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు



**హైదరాబాద్ :** మైక్రోసాఫ్ట్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ క్రాష్ కావడంతో శుక్రవారం స్తంభించిపోయిన ఎయిర్‌లైన్ సిస్టమ్స్ ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకున్నాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇవాళ తెల్లవారుజామున 3 గంటల నుంచి ప్రపం చవ్యాప్తంగా ఎయిర్‌పోర్టుల కార్యక లాపాలు సజావుగా సాగుతున్నాయని ఆయన ప్రకటించారు.అయితే శుక్రవారం నాటి మైక్రోసాఫ్ట్ ఔటేజ్ సమస్య కారణంగా కొన్ని కార్యకలాపాలు పెండింగ్‌లో పడ్డాయని, శనివారం మధ్యాహ్నానికి వాటిని పరిష్కరించామని మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సమస్య తలెత్తినప్పటి నుంచి తాము అన్ని ఎయిర్‌పోర్టులను పర్యవేక్షించామని, ఔటేజ్ కారణంగా ప్రయాణాలు రద్దు చేసుకున్న వారికి రీఅడ్జెస్ట్‌మెంట్స్, రీఫండ్స్‌ను కూడా క్లియర్ చేయించామని మంత్రి చెప్పారు.

## స్వీట్ పాన్‌లో వాడే గుల్కండ్ దేంతో చేస్తారు?

### ఇంట్లో చేసి వాడారంటే రుచి, ఆరోగ్యం

**హైదరాబాద్ :** స్వీట్ పాన్ కి అంత టేస్ట్ ఇచ్చేది ఏంటో తెలుసా? పాన్ లో రాసే గుల్కండ్. దీన్ని మన డైట్ లో ఎలా చేర్చుకోవచ్చో చూడండి.గుల్కండ్ లాభాలుస్వీట్ పాన్ అంటే మీకిష్టమా? మీరు తినే ఆ పాన్ కు రుచి ఇచ్చేది ఏంటో తెల్సా? గుల్కండ్.. దీన్ని పాన్ కు తీపిదనం తేవడానికి వాడతారు. గుల్కండ్ లో గుల్ అంటే గులాబీ, కండ్ అంటే తీపి అని అర్థం. ఇదొక సూపర్ ఫుడ్ . కడుపు సంబంధించిన వ్యాధులకు గుల్కండ్ తినడం మేలు చేస్తుంది. గుల్కండ్ ను దేశీ గులాబీ రేకులు, చక్కెరతో తయారు చేస్తారు. కొంతమంది దీనిని రోజ్ జామ్ అని పిలుస్తారు. మెదడు అలసట, ఒత్తిడి నుండి ఉపశమనం పొందడంలో కూడా గుల్కండ్ చాలా మంచిదని చెబుతారు. దీని ప్రభావం వల్ల శరీరం చల్లగా ఉంటుంది, దీని వినియోగం మెదడులోని నరాలను రిలాక్స్ చేస్తుంది. గుల్కండ్ కేవలం పాన్ కే పరిమితం కాకుండా అనేక భారతీయ వంటకాల రుచిని పెంచడానికి కూడా ఉపయోగిస్తారు.గుల్కండ్ ఎలా తయారు చేయాలి?250 గ్రాముల దేశీ గులాబీ తాజా రేకులను తీసుకోండి. నీటితో బాగా కడిగి గుడ్డపై ఆరబెట్టాలి. నీళ్లన్నీ



ఎండిపోయేలా ఫ్యాన్ కింద కాసేపు ఉంచాలి. 500 గ్రాముల పంచదార తీసుకుని దాన్ని పౌడర్ చేసుకోవాలి. దీన్ని గులాబీ రేకుల్లో కలపాలి. అలాగే ఒక టీస్పూన్ యాలకుల పొడి, అర టీస్పూన్ సోంపు పొడి కలపాలి. ఒక గాజు జార్ లో నింపి 10-12 రోజుల పాటు ఎండలో ఉంచితే పంచదార కరిగి గులాబీ రేకుల్లో బాగా కలిసిపోతుంది. అద్భుతమైన గుల్కండ్ సిద్ధం అయినట్లే.గుల్కండ్ ఇలా తినొచ్చు..1) గుల్కండ్ లో కొద్దిగా జీడిపప్పు పొడి, బాదం పొడి మిక్స్ చేసి జామ్ లాగా బ్రెడ్ మీద అప్లై చేయొచ్చు. వీటితో పాటు గుల్కండ్ లో కొబ్బరి పొడి కలిపి పిల్లల కోసం తీపి క్రిస్పీ పరాఠాలు తయారు చేయొచ్చు. పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు.2. గుల్కండ్ ను కొద్దిగా పాలలో వేసి మిక్సీ పట్టాలి. దీన్ని పాయసంలో కలపాలి. ఖీర్ రుచి అంత బాగా ఎలా వస్తుందో ఊహించరు. సువాసన కూడా అద్భుతంగా ఉంటుంది.

3) జీడిపప్పు మఖానా రోల్ తయారు చేసేటప్పుడు మధ్యలో గుల్కండ్ ను రాసుకోవాలి. చూడ్డానికి బాగుంటుంది, రుచి కూడా బాగుంటుంది.4) మిల్క్ షేక్, లస్సీ లేదా బాదాం షేక్ లాంటివి తయారు చేసేటప్పుడు దానికి కొద్దిగా గుల్కండ్ జోడించడం వల్ల రుచి బాగుంటుంది.5) చల్లటి నీటిలో కొద్దిగా గుల్కండ్, కొద్దిగా నిమ్మరసం, తేనె,
జీలకర్ర వేసి బాగా మిక్స్ చేసి తాగాలి. తేమ, వేడి వాతావరణంలో ఆరోగ్యం బాగుంటుంది.6) చల్లటి చిక్కటి పాలు లేదా పెరుగులో కొద్దిగా రోజ్ సిరప్, గుల్కండ్ వేసి డెజర్ట్ లా ఒక గిన్నెలో వేసి పైన తరిగిన డ్రై ఫ్రూట్స్ ముక్కలతో సర్వ్ చేయాలి.7) కొబ్బరి లడ్డూ తయారు చేసేటప్పుడు లడ్డూ మధ్యలో గుల్కండ్, ఇంకేవైనా గింజలతో కలిపి నింపాలి. లడ్డూ రుచి, పోషణ రెండూ పెరుగుతాయి.ఇలా చేస్తే 6 నెలలైనా ఉంటుంది:గుల్కండ్ ను మార్కెట్ నుండి కొనుగోలు చేసినా లేదా ఇంట్లో తయారుచేసినా, అది చాలా కాలం ఉంటుంది. సీసా నుండి గుల్కండ్ తీసినప్పుడల్లా పొడి చెంచాను ఉపయోగించాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్ లో పెడితే ఈ గుల్కండ్ ను ఆరు నెలల పాటు సులభంగా వాడుకోవచ్చు.

## లాభాల్లో దూసుకుపోయిన కొటక్ మహింద్రా బ్యాంక్‌బీ క్యూ 1 లో 81% పెరిగిన నికర లాభం

**హైదరాబాద్ :** 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో కొటక్ మహింద్రా బ్యాంక్ గణనీయ లాభాలను ఆర్జించింది. బ్యాంక్ ఈ క్యూ 1 లో రూ.6,249.82 కోట్ల స్టాండలోన్ నికర లాభం చూపించింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ 1 తో పోలిస్తే, బ్యాంక్ నికర లాభం 81 శాతం పెరిగింది. అలాగే, వడ్డీ ఆదాయంలో 21 శాతం పెరుగుదల నమోదైంది.కొటక్ మహింద్రా బ్యాంక్ క్యూ 1 ఫలితాలుకోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసిక ఆదాయాన్ని జూలై 20 న ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్యాంక్ స్టాండలోన్ నికర లాభం రూ.3,452.30 కోట్లు ఉండగా, ఈ క్యూ 1 లో అది నుంచి 81 శాతం పెరిగి రూ.6,249.82 కోట్లకు చేరుకుంది. అంటే, దాదాపు రూ. 2,797.52 కోట్ల వృద్ధి సాధించింది. వడ్డీపై ఆదాయం 21.39 శాతం పెరిగి రూ.10, 500.00 కోట్ల నుంచి రూ.12,746.11 కోట్లకు పెరిగింది.పెట్టుబడులపై ఆదాయంలో భారీ వృద్ధికోటక్ మహీంద్రా బ్యాంక్ పెట్టుబడులపై ఆదాయం 29.13 శాతం (రూ.548.78 కోట్లు) పెరిగి రూ.2,007.40 కోట్ల నుంచి ఈ ఏడాది రూ.2,592.18 కోట్లకు పెరిగింది. రుణం




ఇవ్వకుండా బ్యాంకు ఎంత నిధులను పక్కన పెడుతుందో పెట్టుబడులపై ఆదాయం సూచిస్తుంది. ఇతర ఆదాయం గత ఏడాది త్రైమాసికంలో రూ.2,683.26 కోట్ల నుంచి 9.16 శాతం లేదా రూ.245.78 కోట్లు పెరిగి రూ.2,929.04 కోట్లకు చేరుకుంది. ఇతర ఆదాయంలో గ్యారంటీల నుండి సంపాదించిన కమీషన్, లెటర్స్ ఆఫ్ క్రెడిట్, ఫైనాన్షియల్ అడ్వైజరీ ఫీజులు, థర్డ్ పార్టీ ఉత్పత్తుల అమ్మకం, సాధారణ బ్యాంకింగ్ ఫీజులు, విదేశీ మారక లావాదేవీల నుండి వచ్చే ఆదాయం, అర్హత కలిగిన కేటగిరీ పెట్టుబడుల అమ్మకం, పునః మూల్యాంకనం నుండి లాభం (రీవాల్యుయేషన్ తో సహా) వంటి ఫండ్ ఆధారిత ఆదాయం ఉంటుంది.

## ఉద్యోగుల 'కాఫీ బ్యాడ్జింగ్' ట్రిక్.. వారిపై వేటు వేసిన అమేజాన్. ఏంటీ 'కాఫీ బ్యాడ్జింగ్?



**హైదరాబాద్ :** ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ రిటర్న్-టు-ఆఫీస్ విధానంలో ఒక లొసుగును అమెజాన్ ఉద్యోగులు కనుగొన్నారు. 'కాఫీ బ్యాడ్జింగ్' అనే పేరున్న ఆ లోపాన్ని ఉపయోగించి, పని వేళల నిబంధన నుంచి తప్పించుకునేవారు. ఈ విష యం గుర్తించిన అమేజాన్ అలాంటి ఉద్యో గులపై వేటు వేయడం ప్రారంభి ంచింది. అమేజాన్ ఉద్యోగుల కాఫీ బ్యాడ్జింగ్ఈ-కామర్స్ దిగ్గజం అమేజాన్ గత సంవత్సరం ప్రారంభించిన రిటర్న్-టు-ఆఫీస్ విధానాన్ని దాటవేసేందుకు 'కాఫీ బ్యాడ్జింగ్'ను ఆ సంస్థ ఉద్యోగులు కనిపెట్టారు. ఈ విషయాన్ని గుర్తించిన అమేజాన్, ఆఫీస్ లో ఉద్యోగులు గడిపే గంటల సంఖ్యను పర్యవేక్షించడం ప్రారంభించింది.ఏమిటీ కాఫీ బ్యాడ్జింగ్? ఎలా చేస్తారు?గతంలో అమేజాన్ లో ఉన్న నిబంధనల్లో.. ఉద్యోగులు ఆఫీస్ లో విధులు నిర్వర్తించాల్సిన కనీస గంటల నిబంధన లేదు. ఈ లొసుగును ఉద్యోగులు గుర్తించారు. దీన్ని ఉపయోగించుకోవడం ప్రారంభించారు. ఆఫీస్ కు వచ్చిన ఉద్యోగులు కాసేపు తమ సీట్ లో గడిపి, ఒక కాఫీ తాగి, ఆఫీస్ నుంచి ఇంటికి వెళ్లిపోయేవారు. దీన్నే 'కాఫీ బ్యాడ్జింగ్' అనడం ప్రారంభించారు. ఉద్యోగులు ఆఫీస్ లో ఉండాల్సిన కనీస గంటల నిబంధన లేకపోవడంతో అమేజాన్ లో కాఫీ బ్యాడ్జింగ్ సాధ్యమైంది.ఉద్యోగుల టెక్నిక్ పై అమేజాన్ రియాక్షన్ఉద్యోగుల కాఫీ బ్యాడ్జింగ్ టెక్నిక్ ను అమేజాన్ కాస్త ఆలస్యంగా గుర్తించింది.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణకు కొత్తపల్లి శ్రీకాంత్

**– 5రోజులు అద్భుత శిక్షణ ఇచ్చారన్న శ్రీకాంత్..**



**చిగురుమామిడి:**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘము అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లా డుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లో ఐదు రోజులపాటు ఇచ్చిన శిక్షణ తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నా రు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టి తమకు శిక్షణ ఇచ్చి మెలకువలు నేర్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు.తాము ఎంచుకున్న వృత్తిలో ఎలా విజయవంతంగా ముందుకు వెళ్లాలో, జీవితంలో ఎలా సక్సెస్ కావాలో శిక్షణలో అద్భుతంగా వివరించారని, ట్రైనర్స్ కు కొత్తపల్లి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో పనిముట్లు,యంత్ర పరికరాలు కొనుగోలు చేసేందుకు పెద్ద మొత్తంలో సబ్సిడీపై ఆర్థిక సహాయం చేస్తే తమ వృత్తిలో మరింత ముందుకు వెళ్తామని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తామని శ్రీకాంత్ తెలిపారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట




**డిండి జులై 20**
డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్ర మంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే శిశు ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుందని రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు బోధన నిర్వహించబడుతుందని చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు విమల, రమా వెంకట్, ఆయలు చంద్రమ్మ సైదమ్మ పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బటా అవగాహన కార్యక్రమం

**. బెస్తవాడ అంగన్వాడి కేంద్రం 6లో అక్షరాభ్యాసం**



**సిర్పూర్ (టి ):జులై 20, :**కొమురం భీం,ఆసిఫా బాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బెస్తవాడ అంగన్వాడి కేం ద్రం6లో అంగన్వాడి టీచ ర్ సాదిఖా బేగం ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయడం జరిగింది.అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్స్ సాధిఖా బేగం ఇంటింటికి తిరుగుతూ రెండున్నర సంవత్సరాల ఆరుగురు పిల్లల పేర్లను నమోదు చేసుకొని అంగన్వాడి పిల్లలతో సహా ఈరోజు నమోదు చేసుకున్న పిల్లలకు అక్షరాభ్యాసం చే యించారు.అదేవిధంగా జై భీమ్నగర్ అంగన్వా డి కేంద్ర టీచర్ విమల, ఆచెల్లి అంగన్వాడి టీచర్ జ్యోతి అంగన్వాడి సెంట ర్లో కూడా అక్షరాభ్యాసం చేశారు.అనంతరం మం డల కేంద్రంలోని బెస్తవాడ అంగ న్వాడీ టీచర్ సాధి ఖా బేగం మాట్లాడుతూ! ఈ నెల 15వ తేదీ నుండి 20వతేదీవరకు నిర్వహి చిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో అవగాహన కార్యక్రమాలు చేశామని, ప్రతి ఇంటింటికి తిరిగి పిల్లల పేర్లను నమోదు చేసుకో వడం జరిగిందని తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశం అంగన్వాడిలను బలో పేతం చేస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం విద్య,ఆట,పాటలతో పా టు ఆరోగ్య సమాజ నిర్మాణం చేయడంతోపాటు పిల్లల, గర్భిణీ మహిళల,బాలింతల పౌష్టికస్థితిగతులు కూడా మెరుగు పరచడం జరుగుతుందని,అవే కాకుండా యుక్త వయసు బాలికలకు,పిల్ల లకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుం దని తెలిపారు

ఈ కార్యక్రమంలో అం గన్వాడీ టీచర్ సాదిఖా బేగం,విమల,జ్యోతి అం గన్వాడి హెల్పర్లు, చిన్న పిల్లలు,తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో రామ్ రెడ్డి



**వర్ధన్నపేట ప్రతినిధి : జులై 20 ,** రాయపర్తి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వరంగల్ జెడ్పి సీఈవో రామ్ రెడ్డి శనివారం రోజు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలకు అంతరాయం లేకుండా పనిచేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో రాయార్తి ఎంపీడీవో కిషన్ మరియు ఎంపీవో రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రం లో రాష్ట్రపతి పాలన విధించాలి :రిపబ్లికన్ పార్టీ డిమాండ్



**మన్యం జిల్లా,సాలూరు,జూలై 20**
రాష్ట్రం లో శాంతి భద్రతలు మణిపూర్ సంఘటనలు గుర్తు చేసే విధం గా ఉన్నాయని...మహిళలు,పసిపిల్లల పై మాన భంగాలు,హత్యా చారాలు రోజు రోజుకు పెరు గుతున్నాయని,పట్ట పగలు నడి రోడ్డు పై మనుషులను ముక్కలు ముక్కలు గా నరకడాన్ని అమాయక ప్రజలు భితిల్లి ఉన్న ఊరు విడిచి వెళ్లి ప్రాణాలను దక్కించుకోవడం కోసం పరుగులు పెడుతున్నారని,దళితుల,అమాయకులు భూముల్ని దౌర్జన్యం గా అక్రమించడాన్ని రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠం తో తీవ్రం గా ఖండించాలని రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశ రావు రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాసినట్టు సాలూరు మీడియా కు తెలిపారు.రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఎటువంటి చర్యలు తీసుకోకపోగా పోలీసులను ప్రేక్షక పాత్ర వహించేలా ఆదేశాలు ఇవ్వడం పై ఖండించారు.మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన లో సాగిన హత్యా కాండ ను,దౌర్జన్యాలను ఖండించి,టిడిపి కి పగ్గాలు అందించగా,టిడిపి ప్రభుత్వం ప్రతీకార దాడులతో ప్రజలను భయ బ్రాంతులను చేస్తున్నాయని,శాంతి భద్రతలు రక్షించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ను,ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కళ్యాణ్ ను కోరారు.ఆర్టీఐ లైవ్ న్యూస్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ పాణి గ్రాహీ కి ఒక ప్రకటన విడుదల చేశారు.

# మృతుని కుటుంబానికి పరిపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయం



**వర్ధన్నపేట ప్రతినిధి జులై 20,**
రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఓరుగంటి సారయ్య గత కొద్ది రోజుల కింద గుండెపోటుతోమరణించగా అతని కుటుంబ పరిస్థితులు గూర్చి తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులను అందజేశారు. శనివారం రోజు సురేందర్ రాథోడ్ నాయక్ టీం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, చిర్ర దర్గయ్య, గాడి పెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా రోడ్డు వేసిన అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**–కలామ్స్ ఫౌండేషన్ సభ్యుడు పరికి మధుకర్**



**చెన్నారావుపేట,20 జూలై** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాల్లో రోడ్ వైడింగ్ లో భాగంగా వేసిన సిసి రోడ్డు కారణంగా సైడ్ కాలవలు పూర్తిగా కూడడంతో అకాల వర్షానికి ఇంట్లోకి నీళ్లు చేరుతున్నాయి.రోడ్డు ప్రారంభించే ముందు భవిష్యత్ కార్యాచరణ లేకుండా, ఇష్టానుసారంగా సిసి రోడ్లు నిర్మించారని,రోడ్ వేసే ముందే సైడ్ కాలవలు,ఎగుమ నుండి దిగుమకు నీరు వెళ్లడానికి మోరీలు నిర్మించి ఉండాల్సిం దని, తక్షణమే సైడ్ కాలవలు నిర్మించాలని కోరారు. ఇంట్లోకి నీళ్లు వచ్చిన భూపతి వీరన్న కుటుంబాన్ని పరామర్శించి వారిని వారి కొడుకు దగ్గరికి హైదరాబాద్ కు వెళ్లడానికి వారికి సంబంధించిన వస్తువులను ట్రాలీ ఆటో లో ఎక్కించడానికి కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు సహకరించి పంపించడం జరిగింది,అసలైన వర్షాకాలం ఇక ముందు ఒదని ఇప్పటికైనా అధికారులు మేలుకొని సైడ్ కాలువలు నిర్మించి లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లకు రక్షణ కల్పించాలని, తాత్కాలికంగా గ్రామపంచాయతీ అధికారులు నీరు పోవడానికి పలు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు పోగుల అశోక్, ఊడుగుల రాజు, కుక్కల రాజు, సతీష్, గుల్లపల్లి మధు, గుడిగంటి అనిల్, ఈరమల రాజు, సమ్మెట కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# టీచ్ టూల్ (సాల్ట్) శిక్షణా కేంద్రం ను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ



**మన్యం జిల్లా,సాలూరు రూరల్.జూలై 20.**పాఠశాల లో ఉపాధ్యాయులు ముందంజలో ఉన్న పిల్లలను మాత్రమే ప్రేమ తో చూసి వెనుక బడిన పిల్లలను తోటి విద్యార్థులు ముందు కించపర్చి తోటి విద్యార్థులు ముందు వారిని మానసికంగా అవమాన పరిస్తే వారు డ్రాప్ అవుట్ గా మారి భవిష్యత్తులో వారు మేధావులు గా గాని,సంఘ విద్రోహులుగా గాని మారవచ్చని కాబట్టి ఉపాధ్యాయులు మేధావులను మాత్రమే తయారు చేయాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలోని అందరి పిల్లలకు ప్రేమ తో పాటు వారి ఆత్మ గౌరవానికి భంగం కలగకుండా గౌరవంగా చూసుకోవడమే ఉపాధ్యాయుని ఉత్తమ లక్షణం అని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం కూడా ఇదేనని కాబట్టి శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు అందరూ తొమ్మిది రోజులు శిక్షణా తరగతుల్లో (18జూలై 2024 నుండి 27 జూలై 2024 వరకు) రిసోర్స్ పర్సన్లు అందిస్తున్న విషయాలు శ్రద్ధగా విని తదుపరి అందరి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే విధంగా పిల్లలు అందరూ చదువుకునేందుకు ఆసక్తి చూపి, చదువుకొనే వారి సంఖ్య పెంచడానికి కృషి డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చేయాలని కోరారు.ఈ సందర్శన లో జిల్లా విద్యాశాఖాధికారి తో పాటు డిప్యూటీ డీఈవో బి.రాజ్ కుమార్ మరియు ఎ.పి.ఒ. శంకర్రావు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు

**- వెంటనే స్థానికత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.**
**- ప్రజల చేత ఎన్నిక కాబడిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలి**

**గార్ల :జులై 20,** బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామపం చాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే . ఈ అధికారులు, పంచా యతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారంరోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకారణంగా స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో ప్రజలు డ్రైనేజీ కాలువలు సరియైన రీతిలో లేకపోవడంతో నీరు నేరుగా రోడ్డుపై నిలిచిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయంకలిగిస్తుందని . అలాగే అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుద్యం ,బ్లీచింగ్ పౌడర్ లు నిర్లక్ష్యం మురికి వాడాలను పట్టించుకోకపోవడంతో అంటూవ్యాధులు ఎక్కువగా రావడ ంతో ప్రజలు విషజ్వరాలు ,డెంగ్యూ, మలేరియా, దగ్గు, జలుబు అంటువ్యాధి భారిన పడుతున్నారు.



వెంటనే హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందించాలని సీజనల్ వ్యాధుల నివారణ పట్ల ప్రజలకు ప్రత్యేకమైన అవగాహన కల్పించాలి. ఏ రకమైన ఇబ్బందులు కలగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన నియమించినటువంటి ఇన్చార్జిలను వారి పరిధిలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజలకు అన్ని విధములైన సౌకర్యాలు కల్పించాలి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల పట్ల ప్రజలకు స్పెషల్ ఇన్చార్జి, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై రాకపోకల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి అలాగే త్రాగేనీరు విషయంలో జాగ్రత్త వహించాలన్నారు .

# తుంబాడ్ డైరెక్టర్‌తో వెబ్ సిరీస్ చేయనున్న సమంత

సమంత మరో వెబ్ సిరీస్ చేసేందుకు ఓకే చెప్పారని తెలుస్తోంది. ఆదిత్య రాయ్ కపూర్ సూడా ఈ సిరీస్?లో నటించనున్నారని సమాచారం. ఇప్పటికే టైటిల్ కూడా బయటికి వచ్చేసింది.స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంటున్నారు. డైరెక్టర్లు రాజ్, డీకే సంయుక్తంగా దర్శకత్వం వహించిన సిటాడెల్: హనీబన్నీ వెబ్ సిరీస్?లో సమంత మెయిన్ రోల్ చేశారు. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్నారు. ఈ సిరీస్ స్ట్రీమింగ్?కు రావాల్సి ఉంది. అయితే, ఈలోగానే మరో వెబ్ సిరీస్ చేసేందుకు సమంత ఓకే చెప్పారని తెలుస్తోంది. ఈ వెబ్ సిరీస్?కు రాజ్, డీకే పని చేయనున్నారు. అయితే, దర్శకులుగా కాకుండా షో రన్నర్లుగా ఉండనున్నారు.
ఈ వెబ్ సిరీస్ టైటిల్ కూడా బయటికి వచ్చింది.టైటిల్, జోనర్ ఇవే!ఈ వెబ్ సిరీస్?లో బాలీవుడ్ యంగ్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, సమంత ప్రధాన పాత్రలు పోషించనున్నారు. ఈ సిరీస్?కు 'రక్త బ్రహ్మాండ్' అని టైటిల్ ఖరారు చేసినట్టుగా సమాచారం బయటికి వచ్చింది. ముందుగా రక్తబీజ్ అని టైటిల్ అనుకన్నారట. అయితే, దాన్ని తాజాగా రక్త బ్రహ్మాండ్ అని మార్చినట్టు తెలుస్తోంది.
రక్త బ్రహ్మాండ్ వెబ్ సిరీస్ పీరియడ్ ఫ్యాంటసీ డ్రామాగా రూపొందనుంది. ఆదిత్య రాయ్ కపూర్, సమంతతో పాటు ఈ సిరీస్?లో బాలీవుడ్ నటి వామికా గబ్బీ కీలకపాత్ర పోషించనున్నారని సమాచారం బయటికి వచ్చింది.తుంబాడ్ డైరెక్టర్‌తో..రక్త బ్రహ్మాండ్ వెబ్ సిరీస్?కు తుంబాడ్ ఫేమ్ డైరెక్టర్ రాహి అనిల్ బార్వే



దర్శకత్వం వహించనున్నారు.
2018లో వచ్చిన ఫ్యాంటసీ హారర్ సినిమా తుంబాడ్ చాలా ప్రశంసలను దక్కించుకుంది. బార్వే ఈ సిరీస్?కు దర్శకత్వం చేయడం మరింత ఇంట్రెస్టింగ్?గా ఉంది. అతడికి ఇదే తొలి సిరీస్?గా ఉండనుంది. ఫ్యామిలీ మ్యాన్, ఫర్జీ లాంటి సక్సెస్?ఫుల్ సిరీస్?లను రూపొందించిన డైరెక్టర్లు రాజ్, డీకే షోరన్నర్లుగా వ్యవహరించనున్నారు.
రక్త బ్రహ్మాండ్?ను ముందుగా సినిమాగా చేయాలని మేకర్స్ భావించారట. కానీ ఇంత పెద్ద కథను చిత్రంగా తీసుకొస్తే మొత్తంగా చెప్పలేమనే ఉద్దేశంతో వెబ్ సిరీస్? చేయాలని భావించారని టాక్. ఎక్కువ బడ్జెట్?తో, భారీ వీఎఫ్?ఎక్స్‌తో ఈ సిరీస్ ఉంటుందని తెలుస్తోంది. ప్రేమ, త్యాగం, మోసం, దోపిడీ ఇలా చాలా అంశాలు ఈ ఫ్యాంటసీ సిరీస్?లో ఉంటాయని సమాచారం.ఏ ఓటీటీలో..రక్త బ్రహ్మాండ్ వెబ్ సిరీస్ కోసం ఆరు నెలలుగా ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టులో ఈ సిరీస్ షూటింగ్ మొదలుకానుందని అంచనా. 2025 రెండో అర్ధభాగంలో నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్?కు వచ్చేలా మేకర్స్ ప్లాన్ చేశారు.మయోసైటిస్?తో బాధపడుతున్న సమంత సుమారు 10 నెలలుగా సినిమాలకు బ్రేక్ ఇచ్చారు. చివరగా గతేడాది ఖుషి చిత్రంలో కనిపించారు. విజయ్ దేవరకొండ సరసన ఆ మూవీలో హీరోయిన్?గా చేశారు సమంత. ఆ తర్వాతి నుంచి చికిత్స తీసుకోవడంతో పాటు అప్పుడప్పుడు విదేశాలకు వెకేషన్లకు వెళుతున్నారు. 'మా ఇంటి బంగారం' సినిమాను ప్రకటించిన సమంత.. ఇప్పటి వరకు
ఈ మూవీని మొదలుపెట్టలేదు. తన సొంత ప్రొడక్షన్ హౌస్ త్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై తొలి ప్రాజెక్టుగా ఈ చిత్రాన్ని సమంత చేయనున్నారు. ఫస్ట్ లుక్ తర్వాత ఈ మూవీపై ఎలాంటి అప్?డేట్ వెల్లడికాలేదు. మరి సమంత ముందు ఈ చిత్రం చేస్తారా..



# ఆస్ట్రిడ్ క్లినిక్ ప్రారంభించిన మురళి మోహన్.. ఏ నటుడి కుమారుడిదో తెలుసా?

ప్రముఖ సీనియర్ నటుడు మురళి మోహన్ ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్‌ను ప్రారంభించారు. ఏకాదశి పండుగ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య రాళ్లపల్లి గురించి పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ఆస్ట్రిడ్ క్లినిక్ ప్రారంభించిన మురళి మోహన్.. ఏ నటుడి కుమారుడిదో తెలుసా? డెర్మటాలజీ, కాస్మోటాలజీలో ఏడేళ్ల అనుభవం ఉన్న డాక్టర్ అలేఖ్య రాళ్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్'ను సీనియర్ యాక్టర్ మురళీ మోహన్ ప్రారంభించారు.
హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో కేబీఆర్ పార్క్ ఎదురుగా టీడీపీ ఆఫీస్ రోడ్‌లో జిమ్ ఖానా క్లబ్ పక్కన ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఏకాదశి పండుగ రోజున మురళి మోహన్ ప్రారంభించారు. స్కిన్ అండ్ హెయిర్ ప్రాబ్లమ్స్‌కు ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్‌లో అత్యంత ఆధునిక, మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని మురళి మోహన్ తెలిపారు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నటులు భాస్కర్, సీనియర్ పాత్రికేయులు జర్నలిస్ట్ ప్రభు, ప్రముఖ నిర్మాత, సంతోషం పత్రిక అధినేత సురేష్ కొండేటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. "ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్‌ను నా చేతుల మీదుగా



ప్రారంభించడం ఆనందంగా ఉంది. మంచి స్పేషియస్‌గా అందమైన ఇంటీరియర్‌తో, లేటెస్ట్ టెక్నాలజీ ఎక్విప్మెంట్‌తో ఈ క్లినిక్‌ను డాక్టర్ అలేఖ్య రాళ్లపల్లి గారు, వారి హస్బండ్ ఏర్పాటు చేశారు" అని తెలిపారు."బంజారాహిల్స్, జుబ్లీహిల్స్, హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల వారికి అందుబాటులో ఉన్న డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్ ఇది. ఇక్కడి వారంతా ది బెస్ట్ స్కిన్ అండ్ హెయిర్ ట్రీట్ మెంట్ కోసం ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్ సేవల్ని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం. ఈ క్లినిక్ మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా" అని మురళి మోహన్ అన్నారు."మనవూరి పాండవులు సినిమాలో కీలక పాత్రలో నటించిన భాస్కర రావు గారి కొడుకు తేజ, కోడలు డాక్టర్ అలేఖ్య రాళ్లపల్లి కలిసి ఈ ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్ ఏర్పాటు చేశారు. మురళీ మోహన్ గారు ఈ క్లినిక్ ప్రారంభించడం సంతోషకరం. ప్రైమ్ లొకేషన్‌లో లేటెస్ట్ ఎక్విప్‌మెంట్‌తో ఏర్పాటైన ఈ క్లినిక్ సేవల్ని అవసరమైన వారంతా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం" అని సీనియర్ ఫిలీం జర్నలిస్ట్ ప్రభు తెలిపారు."లాబెల్ స్కిన్ క్లినిక్‌లో ఏడేళ్లు వర్క్ చేశాను. ఏడేళ్ల అనుభవం తర్వాత సొంతంగా ఆస్ట్రిడ్ డెర్మటాలజీ, కాస్మోటాలజీ క్లినిక్ హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 కేబీఆర్ పార్క్ ఎదురుగా ప్రారంభించాం. ఇందుకు సపోర్ట్ చేసిన మావారు తేజకు థ్యాంక్స్ చెబుతున్నా. మా క్లినిక్‌ను లెజెండరీ యాక్టర్ మురళీ మోహన్ గారి చేతుల మీదుగా లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఆయన బ్లెస్సింగ్ మాకు దొరికాయి" అని డాక్టర్ అలేఖ్య రాళ్లపల్లి అన్నారు."మా క్లినిక్‌లో స్కిన్, హెయిర్ ప్రాబ్లమ్స్‌కు ది బెస్ట్ ట్రీట్‌మెంట్ అందిస్తాం. కెమికల్ పీలింగ్, లేజర్ హెయిర్ రిడెక్షన్, లేజర్ టోనింగ్, కార్బన్ పీలింగ్, బొటాక్స్, పిల్లర్, యాక్నే ట్రీట్ మెంట్, థ్రెడ్ లిఫ్ట్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ తదితర చికిత్సలు, పీడియాట్రిక్ డెర్మటాలజీ కూడా అందుబాటులో ఉంది" అని డాక్టర్ అలేఖ్య చెప్పుకొచ్చారు.

## సితార పుట్టినరోజు.. స్పెషల్ వీడియో షేర్ చేసిన నమ్రతా



సూపర్ స్టార్ మహేష్ బాబు గారాల పట్టి సితార గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. చిన్నతనంలోనే తండ్రికి తగ్గ తనయికగా పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అయితే నేడు సితార పుట్టినరోజు. ఈ సందర్భంగా తన మదర్ నమ్రత శిరోద్కర్ సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. స్పెషల్ వీడియోను పంచుకుంది. సితార చిన్ననాటి నుంచి ఇప్పటివరకు తాను చేసిన అల్లరి పనులు, తాను తిరిగిన ప్రదేశాలు కలిపి ఈ వీడియో ఉంది. కాగా ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుంది.నా చిట్టి లిటిల్ ఛాంపియన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. వివిధ దేశాలు, లెక్కలేనన్ని జ్ఞాపకాలు.. నువ్వు ఎల్లప్పుడూ నాకొక ట్రావెల్ గైడ్‌లా ఉంటూ ప్రతి ప్రయాణాన్ని ప్రత్యేకం చేశావు. ఈ క్షణాలు, జ్ఞాపకాలను సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఐ లవ్ యూ మై స్వీట్‌హార్ట్ అంటూ నమ్రత రాసుకొచ్చింది.

## ఒక్కరోజులో 3.33 శాతం తగ్గిన కల్కి 2898 ఏడీ కలెక్షన్స్- మరి లాభాలు ఎన్ని కోట్లో తెలుసా?



నాగ్ అశ్విన్ తెరకెక్కించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ కల్కి 2898 ఏడీ సినిమా 23 రోజులకు చేరుకుంది. అయితే ఒక్క రోజులో మాత్రం 3.33 శాతం కలెక్షన్స్ తగ్గాయి. ఇలా కల్కి సినిమాకు 23 రోజుల్లో వచ్చిన కలెక్షన్స్ ఎంతనే లెక్కల్లోకి వెళితే..
భైరవగా ప్రభాస్ నటించిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ కల్కి 2898 ఏడీ. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 27న విడుదలై ఇప్పటికీ 23 రోజులు పూర్తి చేసుకుంది. అయినప్పటికీ కలెక్షన్ల పరంగా మాత్రం ఎక్కడా తగ్గకుండా సత్తా చాటుతూనే ఉంది.3.33 శాతం తగ్గుదలబాలీవుడ్ హాట్ బ్యూటి దిశా పటానీ రూక్సీగా నటించిన కల్కి 2898 ఏడీ సినిమాకు ఇండియాలో 23వ రోజున రూ. 2.9 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు అయ్యాయి. అయితే ఇవి 22వ రోజు వచ్చిన రూ. 3 కోట్ల కలెక్షన్స్‌కు లక్ష రూపాయల వరకు తక్కువగా ఉన్నాయి. దీంతో 3.33 శాతం కలెక్షన్స్ 23వ రోజున తగ్గినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.
భాషల వారీగా కలెక్షన్స్ఇక ఆ వచ్చిన 2.9 కోట్ల కలెక్షన్లలో వాటాలా వారీగా చూస్తే.. తెలుగు వెర్షన్ నుంచి కోటి రూపాయలు, హిందీ బెల్ట్ నుంచి రూ. 1.55 కోట్లు, కన్నడకు 3 లక్షలు, మలయాళం నుంచి రూ. 12 లక్షలుగా నమోదు అయ్యాయి. ఇక ఓవరాల్‌గా ఇండియాలో 23 రోజుల్లో కల్కి సినిమాకు రూ. 602.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి.
హిందీలోనే ఎక్కువగావాటిలో రూ. 272.6 కోట్లు తెలుగు వెర్షన్ నుంచి వసూలు అయ్యాయి. అలాగే హిందీ నుంచి రూ. 262.45 కోట్లు, తమిళం నుంచి రూ. 34.25 కోట్లు, కర్ణాటక నుంచి 5.26 కోట్లు, మలయాళం నుంచి 22.79 కోట్లుగా ఉన్నాయి. అయితే, 23 రోజుల్లో చూసుకుంటే హిందీ కంటే తెలుగు వెర్షన్ కలెక్షన్స్ ఎక్కువగా ఉన్నాయి. కానీ, ఒక్క 23వ రోజు కలెక్షన్స్ చూస్తే తెలుగు కంటే హిందీ వెర్షన్‌కే (రూ. 1.55 కోట్లు) ఎక్కువ వసూళ్లు వచ్చాయి.తెలుగు రాష్ట్రాల్లో వసూళ్లు
ఇక కేవలం తెలుగు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఏపీలో 23వ రోజున కల్కి 2898 ఏడీ సినిమాకు రూ. 50 లక్షల కలెక్షన్స్ వచ్చాయి. అలా ఇక్కడ 23 రోజుల్లో రూ. 178.60 కోట్ల షేర్, రూ. 279.25 కోట్ల గ్రాస్ కలెక్ట్ అయింది. కాగా వరల్డ్ వైడ్‌గా కల్కి సినిమాకు 23 డేస్‌లో రూ. 509.95 కోట్ల షేర్, రూ. 997.65 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు పలు ట్రేడ్ వర్గాల సంస్థలు చెబుతున్నాయి. కానీ, కల్కి వెయ్యి కోట్ల గ్రాస్ ఎప్పుడో దాటేసిందని మేకర్స్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.
కల్కి 2898 ఏడీ ప్రాఫిట్స్ఏది ఏమైనా రూ. 600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన కల్కి 2898 ఏడీ సినిమాకు వరల్డ్ వైడ్‌గా రూ. 372 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ నమోదు అయింది. ఆ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను దాటేసి ఇప్పటివరకు రూ. 137.95 కోట్ల లాభాలు

## సరితూగే సమరమే... సంహారం తథ్యమే - నాని సరిపోదా శనివారం వీడియో గ్లింప్స్ రిలీజ్

ఎస్‌జే సూర్య బర్త్‌డే సందర్భంగా సరిపోదా శనివారం టీమ్ ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది. నాని, ఎస్‌జే సూర్య మధ్య సమరంతో ఈ వీడియో గ్లింప్స్ ఆకట్టుకుంటోంది.నాని సరిపోదా శనివారం వెర్సటైల్ యాక్టర్ ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా సరిపోదా శనివారం టీమ్ ఓ స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ చేసింది. పోలీస్ ఆఫీసర్‌కు, కామన్ మ్యాన్‌కు మధ్య పోరాటం నేపథ్యంలో యాక్షన్ అంశాలతో ఈ వీడియో గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. భాగవతం కథతో నాని వాయిస్ ఓవర్ ద్వారా ఎస్‌జే సూర్య పాత్రను పరిచయం చేయడం కొత్తగా ఉంది. ఈ వీడియోలో తెలుగులో కాకుండా హిందీలో డైలాగ్స్ వినిపిస్తోన్నాయి.నరకాసురుడు అనే రాక్షసుడు.
పురాణాల్లో నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడి వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అంటూ ఈ వీడియోలో నాని డైలాగ్ చెబుతోండగా...పోలీస్ ఆఫీసర్‌గా తనకు అడ్డొచ్చిన వాళ్లను అందరిని చితక్కొడుతూ ఎస్‌జే సూర్య కనిపించాడు. ఆ తర్వాత నరకాసురుడి ఆట కట్టించడానికి సత్యభామతో కలిసి శ్రీకృష్ణుడు రంగంలోకి దిగాడు అని చెప్పగానే నానితోపాటు హీరోయిన్ ప్రియాంక మోహన్ ఈ వీడియోలో కనిపించారు. హ్యాపీ బర్త్‌డే సార్ అని నాని అనగానే పోలీస్ స్టేషన్ లోని సెల్ లో రక్తం మరకలతో నిండి ఉన్న ఫ్లోర్‌పై పడుకొని నవ్వుతూ ఎస్‌జే సూర్య కనిపించాడు. ఈ వీడియో గ్లింప్స్ యూట్యూబ్‌లో వైరల్‌గా మారింది.
అంటే సుందరానికి తర్వాత.సరిపోదా శనివారం సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తోన్నాడు. అంటే సుందరానికి తర్వాత నాని, వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రూపొందుతోన్న



సినిమా ఇది. వివేక్ ఆత్రేయ గత సినిమాలు ఫన్, ఎమోషన్స్‌తో సాగగా సరిపోదా శనివారం మాత్రం యాక్షన్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కుతోన్నట్లు సమాచారం.గ్యాంగ్ లీడర్ తర్వాత మరోసారి నాని, ప్రియాంక మోహన్ సరిపోదా శనివారం మూవీలో జంటగా నటిస్తోన్నారు. ఎస్‌జే సూర్య విలన్‌గా నటిస్తోన్నాడు. హై బడ్జెట్, టెక్నికల్ వాల్యూస్‌తో ఆర్ఆర్ఆర్ మూవీ ప్రొడక్షన్ హౌజ్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ మూవీని నిర్మిస్తోన్నారు. .
ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ వారంలోనే షూటింగ్ కంప్లీట్.ప్రస్తుతం హైదరాబాద్‌లో సరిపోదా శనివారం మూవీ షూటింగ్ జరుగుతోంది. నానితో పాటు ప్రధాన తారాగణంపై కొన్ని ప్యాచ్ వర్క్ సీన్స్‌ను దర్శకుడు షూట్ చేస్తోన్నట్లు సమాచారం. ఈ వారంలోనే సినిమా షూటింగ్ మొత్తం పూర్తికానున్నట్లు సమాచారం. ఆగస్టు 29న పాన్ ఇండియన్ లెవెల్‌లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సరిపోదా శనివారం విడుదలకాబోతోంది. జేక్స్ బిజయ్ ఈ మూవీకి మ్యూజిక్ అందిస్తోన్నాడు.
దసరా ...హిట్ 3.సరిపోదా శనివారం తర్వాత నాని మరో మూడు సినిమాలకు అంగీకరించినట్లు సమాచారం. దసరా తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో ఓ మాస్ యాక్షన్ మూవీ చేయబోతున్నాడు. హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో సాగనున్న ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.దసరా ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మించనున్నాడు. నాని, శైలేష్ కొలను కాంబోలో హిట్ 3 మూవీ రాబోతోంది. ఇందులో నాని పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ ఏడాది చివరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి రానున్నట్లు సమాచారం. మరో కొత్త దర్శకుడి సినిమాకు నాని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794